తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి టీటీడీ సారె



3



# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - శుక్రవారం 7 ఆగష్టు 2026 | సంపుటి: 10 | సంచిక: 214 | పేజీలు: 8+4 | వెల రూ.5


## అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష విజయవంతం

మధ్యశ్రేణికి చెందిన అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ వద్ద స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రయోగం విజయవంతం అయ్యిందని రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. అన్ని ఆపరేషనల్, టెక్నికల్ పారామీటర్లను విజయవంతంగా అందుకుందని వెల్లడించింది.



GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

## ప్రధాని విదేశీ టూర్ల వ్యయం ₹550 కోట్లు.. వచ్చిన ఎఫ్‌డీఐలు ₹30 లక్షల కోట్లపైనే

ఢిల్లీ, ఆగస్టు 6: వివిధ దేశాలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించడానికి.. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశ భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి అత్యున్నత స్థాయి పర్యటనలు దోహదం చేస్తాయని విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల ఖర్చులకు సంబంధించి విదేశాంగ శాఖ వివరాలు వెల్లడించింది. 2025లో మొత్తం 23 దేశాల్లో పర్యటించగా, ఇందుకోసం రూ.187 కోట్లు ఖర్చు అయినట్లు తెలిపింది. 2021

...మిగతా 2లో



## యూపీఐపై ఛార్జీలు.. బ్యాంకులకు అనుమతి!

బిల్లును ఆమోదించిన లోక్‌సభ ● సమీప భవిష్యత్‌లో ఫీజుల విధింపునకూ అనుమతి!

2

## నీట్‌లో పెన్ను, పేపర్‌లకు సెలవు

వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం





## క్యా బోల్తీ పబ్లిక్

- సీజేపీ చేపట్టనున్న దేశవ్యాప్త క్యాంపెయిన్ పేరు ప్రకటించిన అభిజీత్
- నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయాలపై ప్రజాభిప్రాయ సేకరణ
- నిరుద్యోగాన్ని జాతీయ అంశంగా మారుస్తం
- అంబేద్కర్, గాంధీ, నెహ్రూ ఆదర్శాలే మాకు ఆదర్శమన్న దీప్కే

2



## అమరావతి ట్విన్ టవర్స్‌కు గ్రీన్ సిగ్నల్

### పీపీపీ పాలసీ 2026
### ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

■ పి.మీరాహుస్సే ఖాన్

అమరావతి, (మనం ప్రత్యేక ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రపథాన నిలిపేందుకు, రాజధాని నిర్మాణ పనులను పరుగులు పెట్టించేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచేందుకు 'ఏపీ పీపీపీ పాలసీ-2026' ముసాయిదాకు

...మిగతా 2లో

## విజయవాడలో 'పవర్' సినిమాకు క్లాప్ కొట్టిన మంత్రి

విజయవాడ,ఆగస్టు,06,(మనం న్యూస్): విజయవాడలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రాంగణంలో చిన్న సినిమాగా రూపొందుతున్న 'పవర్' చిత్రం గురువారం నాడు ప్రారంభమైంది. వీఆర్వీ క్రియేషన్స్ పతాకంపై వెంకటరమణ పసుపులేటి దర్శకత్వంలో పరిమిత బడ్జెట్తో తెరకెక్కుతున్న ఈ చిన్న సినిమా ముహూర్తపు

...మిగతా 2లో



## గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే స్థానిక సంస్థల్లో పునరావృతం కావాలి

బీజేపీ శ్రేణులకు ఆ రాష్ట్ర మీడియా ప్రతినిధి డా. ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపు

మార్కాపురం, ఆగస్టు,06,(మనం న్యూస్): రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల పోరులో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే కూటమికి పునరావృతం కావాలని, ఆ దిశగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

...మిగతా 2లో



## అన్ని విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి



3



## బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్రం బ్రేక్!

అమరావతి, ఆగస్టు 6,(మనం ప్రత్యేక ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యా,వరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్మెంట్ అసెస్మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే

...మిగతా 2లో




## ఆయుష్ కోసం రూ.257 కోట్లతో ప్రతిపాదనలు

### జీరో వేకెన్సీ కింద ఖాళీల భర్తీ కోసం సీఎంతో చర్చిస్తా

- రూ.210 కోట్లతో ధర్మవరం, పిఠాపురంలలో ఆయుర్వేద వైద్య కళాశాలలు, ప్రొద్దుటూరులో యునాని కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి
- రూ.90 కోట్లతో ఆరు చోట్ల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు
- వైద్యుల సదస్సులో రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

విజయవాడ,ఆగస్టు,06,(మనం బ్యూరో): రాష్ట్రంలో ఆయుష్ శైద్య సేవల విస్తృతికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఈ క్రమంలోనే ఆయుష్ సేవల అభివృద్ధి కోసం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.257 కోట్లు మంజూరు చేయాలని వార్షిక ప్రణాళిక కింద నేషన్ ఆయుష్ మిషన్ కు ప్రతిపాదన పంపించామని తెలిపారు. అలాగే వైద్యారోగ్య శాఖలో మాదిరిగానే ఆయుష్ , ఫుడ్ సేఫ్టీ శాఖల్లో జీరో వేకెన్సీ కింద నియామకాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో , యునాని, సిద్ధ వైద్యులకు రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ కమిషన్ నుంచి వార్షిక

...మిగతా 2లో

## ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయండి



- సచివాలయంలో బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్ల సమావేశం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి, ఆగస్టు 6,(మనం ప్రత్యేక ప్రతినిధి): ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయాలని బ్యాంకర్లకు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. గురువారం మంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్లతో సెక్రటేరియట్లోని 5వ బ్లాక్లోని కాన్ఫరెన్స్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

...మిగతా 2లో

## స్విమ్స్-టిటిడి ప్రాణదాన పథకం క్రింద 417 మంది పేదరోగుల ఎంపిక

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) లో గురువారం స్విమ్స్ పాత డైరెక్టర్ కార్యాలయం కమిటి హాల్ నందు శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన పథకం ఎంపిక కమిటీ స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డ్బా ఆర్.వి.కుమార్ అధ్యక్షతన జరిగింది.పద్మావతి చిన్న పిల్లల హృదయలయ డైరెక్టర్ డ్బా శ్రీనాథ్ రెడ్డి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డ్బా రామ్, ఆర్.ఎం.ఓ. డ్బా కోటిరెడ్డి, బర్డ్ హాస్పిటల్ ఆర్.ఎం.ఓ. డ్బా రామూర్తి, రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డ్బా సుబ్బలక్ష్మి, మెటర్నటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డ్బా శ్రీనివాసులు, స్విమ్స్కు చెందిన సంబంధిత విభాగాధిపతులు డాక్టర్లు, సిబ్బంది పాల్గొని 417 మంది పేద రోగులను...

...మిగతా 3లో

## రూ.9.5 లక్షల కోట్లు.. సుంకాలను వెనక్కి ఇచ్చేసిన ట్రంప్



వాషింగ్టన్, ఆగస్టు 6: ప్రపంచ దేశాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్లను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దాంతో తీర్పునకు ముందువరకు వసూలు చేసిన సుంకాలను యూఎస్ ప్రభుత్వం రిఫండ్ చేస్తోంది. ఇప్పటివరకు 100 బిలియన్ డాలర్ల (రూ.9.5 లక్షలకోట్లకు పైగా) మేర సొమ్మును దిగుమతిదారులకు వెనక్కి ఇచ్చేసింది. రెండోదఫా అధికారంలోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయ ఆర్థిక అధికారాల చట్టాన్ని ట్రంప్ ప్రయోగించారు. దానికింద పలు దేశాలపై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడ్డారు. ఈ టారిఫ్ల రూపంలో 166 బిలియన్ల డాలర్లను ట్రంప్ యంత్రాంగం వసూలు చేసింది. అయితే, ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఆ సుంకాలు కట్టిన దిగుమతిదారులకు 100 బిలియన్ల డాలర్లను వాపసు ఇచ్చింది. కోర్టు ఫైలింగ్లో ఈ విషయాన్ని ట్రంప్ యంత్రాంగం వెల్లడించింది. అధ్యక్షుడు ట్రంప్ తన పరిమితులను దాటి ఈ సుంకాలను విధించారని ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీం కోర్టు తన తీర్పులో పేర్కొన్న సంగతి తెలిసిందే. అధిక సుంకాల కింద కంపెనీల నుంచి వసూలుచేసిన సొమ్ము వాపసు చేయాల్సిందేనని నాడు న్యాయస్థానం స్పష్టం చేసింది. అధిక దిగుమతి సుంకాల విధింపు వల్ల అప్పట్లో ప్రతిరోజూ రూ.4,538 కోట్ల చొప్పున అమెరికా ఖజానాకు వచ్చి చేరాయి. కాగా.. కోర్టు తీర్పుతో చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ లాంటి కీలకమైన ఆసియా దేశాలకు భారీ ఊరట లభించింది.

## గ్రీన్‌కార్డు దరఖాస్తుల ప్రక్రియ నిలిపివేత చట్టవిరుద్ధం

ట్రంప్‌నకు షాకిచ్చిన భారత సంతతి జడ్జి

వాషింగ్టన్, ఆగస్టు 6: గ్రీన్‌కార్డు దరఖాస్తుల ప్రాసెసింగ్ ప్రక్రియను స్తంభింపజేయడం చట్టవిరుద్ధమని యూఎస్ ఫెడరల్ కోర్టు జడ్జి అమిత్ మెహతా తీర్పు చెప్పారు. 75 దేశాలకు చెందిన వారి దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను నిలిపేస్తూ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టారు. వీసా నిర్ణయాల అధికారాన్ని కాన్సులర్ అధికారుల నుంచి తొలగించడంద్వారా

...మిగతా 2లో




## సైబర్ నేరాల నియంత్రణకు ఆంధ్రప్రదేశ్‌లో పటిష్ట చర్యలు

53వ ప్రగతి సమావేశంలో రాష్ట్ర చర్యలను వివరించిన చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్



అమరావతి, ఆగస్టు 6,(మనం ప్రతినిధి): సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు, ఆన్లైన్ ఆర్థిక మోసాలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతికత ఆధారిత సమగ్ర చర్యలు చేపడుతోందని చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ తెలిపారు. సైబర్ నేరాలపై

...మిగతా 2లో



## బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్రం బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది. ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు



పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

## విజయవాడ జీజీహెచ్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్‌లు చేస్తాం

### డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం వెల్లడి

### మంత్రి సత్యకుమార్ యాదవ్కు సంసిద్ధత లేఖ అందజేత

**విజయవాడ,ఆగస్టు,06,(మనం ప్రతినిధి):** విజయవాడ జీజీహెచ్లో ఉచితంగా బైపాస్ సర్జరీలు చేసేందుకు డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం ముందుకొచ్చింది. తమ సంస్థ 38వ వార్షికోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని విజయవాడ జీజీహెచ్ కు వచ్చే పేదల్లో అవసరమైన వారికి తొలి దశలో నెలకు కనీసం 5 చొప్పున గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీలను చేస్తామని డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం ముఖ్య ప్రతినిధులు డాక్టర్ సుదర్శన్, రాజశేఖర్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్కు విజయవాడలో సంసిద్ధత లేఖను గురువారం అందజేశారు. శస్త్ర చికిత్సల అనంతర వైద్యాన్ని' టెలీ ఐసియు 'విధానంలో అందిస్తామని లేఖలో పేర్కొన్నారు. రమేష్ హాస్పిటల్స్ యాజమాన్య చొరవను మంత్రి ఆహ్వానించారు.




## అమరావతి ట్విన్ టవర్స్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు, అమరావతిలో 47 అంతస్తుల ప్రతిష్టాత్మక ట్విన్ టవర్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలపడం విశేషం. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ విధానంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ కొత్త ముసాయిదాకు ఆమోదం లభించింది.

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026**

పారిశ్రామికవేత్తలకు సులభతర వాణిజ్య వసతులు కల్పించేందుకు చట్టాన్ని తీసుకురానున్నారు. రాజధాని అమరావతి ప్రాజెక్టులు ట్విన్ టవర్స్ నిర్మాణం ఇక వేగవంతం కానుంది. అమరావతి పరిధిలో అత్యాధునిక హంగులతో 47 అంతస్తుల ట్విన్ టవర్ల ప్రాజెక్టుకు అనుమతినిచ్చారు. ల్యాండ్



పూలింగ్ ఇచ్చిన అమరావతి రైతులకు యాన్యుటీ చెల్లింపుల కోసం రూ.300 కోట్ల రుణ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడింది. గత ప్రభుత్వం తెచ్చిన దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించుకున్నారు. భూఆక్రమణలు, మహిళల భద్రతపై మరింత కఠినమైన, పటిష్ఠమైన కొత్త చట్టాల రూపకల్పనకు కేబినెట్ నిర్ణయించింది.

**పాదచారుల భద్రత పాలసీ-2026**

రాష్ట్రవ్యాప్తంగా ఫుట్పాత్ల అభివృద్ధి, రోడ్డు భద్రత ఆడిట్ల నిర్వహణకు కొత్త పాలసీ తెచ్చారు.యూడీఏల పునర్వ్యవస్థీకరనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. భీమవరం, మార్కాపురం, నంద్యాల ప్రాంతాలలో కొత్త అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

## యూపీఐపై ఛార్జీలు.. బ్యాంకులకు అనుమతి!

**ఢిల్లీ, ఆగష్టు 6:** యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించడానికి ఉద్దేశించిన 'పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007' సవరణ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. ఇక డిజిటల్ లావాదేవీలపై బ్యాంకులతో పాటు ఇతర ఫిన్టెక్ సంస్థలకు ఛార్జీలు వసూలు చేసే అధికారం ఈ బిల్లు కల్పించనుంది. ఎలాంటి చర్చా లేకుండానే ఈ బిల్లు వాయిస్ ఓటు ద్వారా లోక్ సభలో పాస్ అయ్యింది.

యూపీఐ సహా కొన్ని ఎలక్ట్రానిక్ పేమెంట్లపై మర్చంట్ డిస్కౌంట్ రేటును బ్యాంకులు, సర్వీసు ప్రొవైడర్లు వసూలు చేయకుండా ఇప్పటి వరకు చట్టపరమైన నిబంధన ఉంది. ఈ బిల్లుతో ఇది తొలగనుంది. ప్రస్తుతం జరిపే రియల్ టైం లావాదేవీలపై బ్యాంకులు సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. యూపీఐ లావాదేవీలకు మాత్రం మినహాయింపు ఉంది. దీన్ని తాజాగా తొలగించారు.

వినియోగదారులు, చిన్న వ్యాపారాల కోసం డిజిటల్ చెల్లింపు సేవలపై చిన్న రుసుము విధించడంతో పాటు, డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను నడిపించే బ్యాంకులు, చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్లు, పేమెంట్ ఇన్ఫ్రా సంస్థలకు ఆదాయాన్ని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో నిర్దిష్ట పరిమితి దాటిన యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించే అవకాశం ఉంది. ఈ ఛార్జీలు పెద్ద వ్యాపారులకే వర్తిస్తాయి. సాధారణ వినియోగదారులకు వర్తించవు.

## నీట్‌లో పెన్ను పేపర్‌లకు సెలవు

**ఢిల్లీ, ఆగష్టు 6:** నీట్ యూజీ పరీక్షలో పెన్ అండ్ పేపర్ విధానానికి స్వస్తి చెబుతామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జేఈఈ తరహాలో కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలోని హైపవర్ టాస్క్ ఫోర్స్ సిఫార్సుల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్-యూజీ నిర్వహణపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. పేపర్ లీకులు, వ్యవస్థాగత వైఫల్యాలను తొలగించేందుకు నీట్ నిర్వహణలో సమగ్ర మార్పులు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇటీవల పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది. మరోవైపు, ఒకవేళ పరీక్షను కంప్యూటర్ విధానంలోకి మారిస్తే.. ఆ విషయంపై ముందే స్పష్టత ఇవ్వాలని వైద్యుల సంఘం కోరింది. కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్ పై స్పందనను తెలియజేయాలని వైద్యుల సంఘంతోపాటు సంబంధిత పిటిషనర్లకు సుప్రీం కోర్టు సూచించింది.

## ప్రధాని విదేశీ టూర్ల వ్యయం ₹550 కోట్లు.. వచ్చిన ఎఫ్ డీఐలు ₹30 లక్షల కోట్లపైనే..

(మొదటి పేజీ తరువాయి)

నుంచి విదేశీ ప్రయాణాల కోసం మొత్తంగా సుమారు రూ.550 కోట్లకుపైగా ఖర్చయ్యిందని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.74 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది. ప్రధాని మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు? ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? తదితర వివరాలపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు పీఎం చేపట్టిన విదేశీ పర్యటనల కోసం రూ.74.58 కోట్లు ఖర్చు అయ్యింది. జులై 6 నుంచి 11 వరకు ఇండోనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటించారు.

విదేశీ పర్యటనల కోసం గతేడాది (2025లో) రూ.187 కోట్లు, 2024లో రూ.109 కోట్లు, 2023లో రూ.93 కోట్లు, 2022లో రూ.55 కోట్లు, 2021లో రూ.36 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం వెల్లడించింది.గతేడాది (2025) మొత్తంగా 23 దేశాల్లో పర్యటించారు. ఫ్రాన్స్ (రూ.25 కోట్లు), అమెరికా (రూ.16 కోట్లు), సౌదీ అరేబియా (రూ.15 కోట్లు), బ్రెజిల్ (రూ.17 కోట్లు), చైనా (రూ.10 కోట్లు), బ్రిటన్ (రూ.9 కోట్లు) తదితర దేశాల్లో ప్రధాని మోడీ అధికారిక పర్యటనలు చేశారు.మారిషస్, థాయ్లాండ్, శ్రీలంక, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా, మాల్దీవులు, జపాన్, భూటాన్, దక్షిణాఫ్రికా, జోర్డాన్, ఒమన్, ఇథియోపియా దేశాల్లోనూ ప్రధాని పర్యటించారు.ఈ పర్యటనల (ఏప్రిల్ 2021- డిసెంబర్ 2025 మధ్య) సందర్భంగా చేసుకున్న అవగాహన ఒప్పందాల్లో భాగంగా సుమారు 381 బిలియన్ డాలర్ల (రూ.30 లక్షల కోట్ల కన్నా ఎక్కువ) విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చినట్లు తెలిపింది.

## గ్రీన్‌కార్డు దరఖాస్తుల ప్రక్రియ నిలిపివేత చట్టవిరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

వలసలు, జాతీయత చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘించిందని భారత సంతతికి చెందిన డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాలోని జిల్లా ఫెడరల్ జడ్జి మెహతా స్పష్టం చేశారు. ఈ ఏడాది జనవరిలో విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో ఇచ్చిన ఆదేశాలు ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అయితే గ్రీన్‌కార్డు దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను స్తంభింపజేసిన దేశాల జాబితాలో భారత్ లేదు.

## విజయవాడలో 'పవర్' సినిమాకు క్లాప్ కొట్టిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

సన్నివేశానికి రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కెమెరా స్విచ్ ఆన్ చేసి, తొలి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. పరిమిత బడ్జెట్తో నూతన ఆలోచనలతో వస్తున్న 'పవర్' చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. చిత్రయూనిట్కు తన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సినిమా విజవంతం కావాలని శుభాకాంక్షలు అందజేశారు.



## గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే స్థానిక సంస్థల్లో పునరావృతం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని, కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని కూటమి విజయ పరంపరను మరింత ఘనంగా కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవా లక్ష్యాలను ప్రతి ఇంటికీ చేర్చే దిశగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సూచించారు.

## ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఎంఎస్ఎంఈల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని వారికి రుణ ప్రక్రియ సులభతరం చేయాలన్నారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకు అధికారులతో చర్చించి ఎస్ఎల్బీఎస్లో చెప్పిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగానే ఈ రోజు ఈ సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఎంఎస్ఈ సీడీపీ, పీఎంఈజీపీ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఏపీ క్లస్టర్ డవలప్మెంట్ ప్రోగ్రామ్, ఏపీ చీఫ్ మినిస్టర్ ఎంటర్ ప్రెన్యూర్ ప్రోగ్రామ్ అమలు చేసేందుకు వివిధ బ్యాంకర్ల సహాయ సహకారాలు కోరుతున్నామని మంత్రి తెలిపారు. రుణాలను సీజీటీఎంఎస్ఈ ( క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ ) లో కవర్ చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే 4వ స్థానంలో ఉందని.. దీనిని గౌరవ ముఖ్యమంత్రి కోరిక మేరకు మొదటి స్థానంలోకి తీసుకువచ్చేందుకు బ్యాంకర్లు సహకారం అందించాలని మంత్రి కోరారు. ఎంఎస్ఎంఈ అధారిత అసోసియేషన్ల సందేహాలను బ్యాంకర్లు నివృత్తి చేసి.. బ్యాంకు ద్వారా లభ్యమయ్యే సదుపాయాలు వారికి వివరించారు. ఎంఎస్ఎంఈ ఔత్సాహికులకు రుణం దరఖాస్తు కోసం ప్రభుత్వం యూనిఫైడ్ పోర్టల్ తయారు చేసి వాళ్లకు అందుబాటులోకి తీసుకురావాలని ఇండస్ట్రీస్ సెక్రటరీకి మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఎల్బీసీ కన్వీనర్ శ్రీధర్బాబు, ఇండస్ట్రీస్ సెక్రటరీ డాక్టర్ ఎన్. యువరాజ్, ఎంఎస్ఎంఈ డవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వమనోహరన్, ఏపీ ఎంఎస్ఎంఈ డవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ సుధాకర్, ఎంఎస్ఎంఈ జాయింట్ డైరెక్టర్ విజయరత్నంతో పాటు ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, క్రెడాయ్ జీవీఎస్ మోహన్రావు, ఫుడ్ ప్రాసెసింగ్ సాంబశివరావు, రాజశేఖర్, కోవై రాధిక, ఏపీ టెక్స్టైల్స్ మిల్స్ అసోసియేషన్ సెక్రటరీ యూఎం. కుమార్, వివిధ రాష్ట్ర స్థాయి బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## ఆయుష్ కోసం రూ.257 కోట్లతో ప్రతిపాదనలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక కింద నిధులు పొందడంలో ఆనాటి గత వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 2024-25లో రూ.85 కోట్లు, 2025-26లో రూ.166 కోట్లు చొప్పున కూటమి ప్రభుత్వానికి మంజూరయ్యాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ భారీగా కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో గుంటూరు సమీపంలో కేంద్ర యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన పరిశోధన సంస్థను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం 15 ఎకరాలను కేటాయించిందని చెప్పారు. గత ప్రభుత్వం ఈ సంస్థ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలకు మళ్లించడంతో తదుపరి చర్యలు స్తంభించాయని విమర్శించారు.

**అవగాహన కల్పించిన అనంతరమే ఆయుర్వేదలో శస్త్ర చికిత్సలు**

తిరుపతి, గిద్దలూరు, నందిగామ, తెనాలి, టెక్కలి, రంపచోడవరంలలో ఒక్కొక్కటి రూ. 15 కోట్లు చొప్పున వ్యయం చేసి సమగ్ర ఆయుష్ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామన్నారు. ధర్మవరం, పిఠాపురంలలో ఆయుర్వేద, ప్రొద్దుటూరులో యునాని వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.70 కోట్లు చొప్పున రూ.210 కోట్లు ఖర్చు చేయబోతున్నామని చెప్పారు. అలాగే విశాఖలోరూ.70 కోట్లతో తలపెట్టిన నేచురోపతి వైద్య కళాశాల నిర్మాణం పనులు ముగింపు దశకు చేరుకున్నాయని తెలిపారు. అలాగే ఆయుష్ ఆరోగ్య మందిరాలకు పూర్తిస్థాయిలో కొత్త భవనాలను నిర్మించే పనులు చివరిదశకు వచ్చాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు వివిధ హోదాల్లో కలిపి 216 మంది ఆయుష్ వైద్యులను నియమించిందన్నారు. ఆయుర్వేదంలోని శల్యతంత్ర, శాకల్యతంత్ర విభాగాలకు సంబంధించి 58 రకాల శస్త్ర చికిత్సలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని మంత్రి తెలిపారు. సంబంధిత వర్గాలతో చర్చించి, ఈ చికిత్స విధానాలపై పూర్తి అవగాహన కల్పించిన తర్వాత అమలు చేస్తామని చెప్పారు. ఆయుష్కు ప్రాధాన్యతనివ్వడమంటే అల్లోపతి వైద్యాన్ని తగ్గించడం కాదని మంత్రి స్పష్టం చేశారు. అత్యవసర చికిత్స, శస్త్ర చికిత్సల్లో అల్లోపతి వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు చేసుకోవడం, యోగా, ప్రకృతి వైద్య విధానాలను అవలంబించడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండొచ్చని చెప్పారు.

**రోగుల వివరాలు డిజిటలీకరణ**

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి.వీరపాండియన్ మాట్లాడతూ, ముగింపు కార్యక్రమంలో రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆయుష్ వైద్య కేంద్రాలను ఎహెచ్ ఎంఐయస్ పోర్టల్ తో అనుసంధానం చేశామని, ఇప్పటికే 60,000 మంది రోగుల వివరాలను నమోదు చేశామన్నారు. రోగుల పేర్ల నమోదు మొదలుకొని మందుల పంపిణీ వరకు అన్ని సేవలను ఒక డిజిటల్ వేదికపై నిర్వహించేలా వ్యవస్థను పటిష్టం చేవామని చెప్పారు. గడచిన రెండేళ్లల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆయుష్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు ఈ సదస్సు మరింత ఉపయోగపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆయుర్వేద కొత్త వైద్య క ళాశాలలు, ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశామని చెప్పారు.



## క్యా బోల్తీ పబ్లిక్

**ఢిల్లీ, ఆగష్టు 6:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం దేశవ్యాప్త కార్యక్రమం 'క్యా బోల్తీ పబ్లిక్'ను ప్రకటించారు. సెప్టెంబర్ నుంచి పార్టీ దేశమంతా పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతుందని, నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను తమ రాజకీయ కార్యాచరణలో ప్రధానంగా నిలుపుతామని చెప్పారు. రెండు రోజుల పార్టీ చర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన దీప్కే.. గత నెల న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో జరిగిన సీజేపీ ఆధ్వర్యంలోని జెన్ జీ ఉద్యమానికి ముఖచిత్రంగా నిలిచారని, ఆ ఉద్యమం ఫలితంగా అప్పటి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీగా మారకుండానే సీజేపీ కొనసాగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా యువత ఆశయాలు, అంచనాలు, ఆందోళనలను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తామని దీప్కే తెలిపారు. రెండు రోజుల చర్చల తర్వాత కాక్రోచ్ జనతా పార్టీ సెప్టెంబర్‌లో దేశవ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. ఆ కార్యక్రమం పేరు 'క్యా బోల్తీ పబ్లిక్' అని దిప్కే చెప్పారు. భారత యువ జనాభాను నిర్లక్ష్యం చేశారని ఆరోపించిన దీప్కే.. దేశ జనాభాలో దాదాపు 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని, అయినా వారి సమస్యలకు ప్రధాన రాజకీయ చర్చల్లో చోటు దక్కలేదని అన్నారు. ఈ అంశాలపై మాట్లాడేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మేము ప్రజల వద్దకు వెళ్తాం. వారి అంచనాలను తెలుసుకుంటాం. వారు ఎదుర్కొంటున్న సమస్యలను వింటాం అని చెప్పారు.

**విద్యా సంస్కరణలపై సీజేపీ పోరాటం**

విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా విద్యా సంస్కరణలను సీజేపీ ముందుకు తీసుకెళ్తుందని దీప్కే చెప్పారు. విద్య ఖర్చు గణనీయంగా పెరిగింది. విద్యార్థులు అధిక ట్యూషన్ ఫీజులను ఎదుర్కొంటున్నారు. కుటుంబాలు భారీ విద్యా వ్యయాన్ని భరించాల్సి వస్తోంది. మన దేశంలో ఉద్యోగాలు దాదాపు లేవు. జంతర్ మంతర్కు వచ్చిన వారిలో చాలామంది నిరుద్యోగులే. బలవంతం వల్ల స్విగ్గి డెలివరీ ఎగ్జిక్యూటివ్‌గా లేదా డెలివరీ బాయ్‌గా మారాలని ఎవరి కలా, ఆశయమూ ఉండదు అని చెప్పారు.

డిగ్రీలు సంపాదించినా పెద్ద సంఖ్యలో చదువుకున్న యువత నిరుద్యోగులుగానే ఉన్నారని దిప్కే అన్నారు. డిగ్రీ సంపాదించిన తర్వాత కూడా దేశ యువతలో దాదాపు 80 శాతం మంది నిరుద్యోగులుగానే ఉన్నారు అని ఆయన పేర్కొన్నారు. చదువు పూర్తి చేయని వారు లేదా డిగ్రీలు లేని వారు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. చదువుకున్న యువత భవిష్యత్తుపై నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.

ఇప్పుడు నిరుద్యోగాన్ని జాతీయ అంశంగా మార్చాలనుకుంటున్నాను. ప్రభుత్వంగా మీరు నిరుద్యోగ సంక్షోభాన్ని ఇక నిర్లక్ష్యం చేయలేరు అని ఆయన తెలిపారు. పార్టీ సైద్ధాంతిక వైఖరిని మరోసారి స్పష్టం చేసిన దిప్కే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆదర్శాలే సీజేపీకి మార్గదర్శకాలని చెప్పారు.

మా సిద్ధాంతం భారత రాజ్యాంగ విలువలపై ఆధారపడి ఉంటుంది. మేము లౌకికవాదులం. ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తాం. మేము ప్రజాస్వామ్యవాదులం. సామాజిక న్యాయం దిశగా పని చేస్తూనే ఉంటాం అని అన్నారు. మహాత్మా గాంధీ శాంతి, అహింస సందేశం, అంబేద్కర్ సామాజిక న్యాయ దృక్పథం, జవహర్లాల్ నెహ్రూ ఆధునిక భారత స్వప్నం మాకు స్ఫూర్తిగా నిలుస్తాయి అని చెప్పారు. ఇటీవలి రాజకీయ మార్పులకు విద్యార్థులే కారణమని దిప్కే పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పరిణామాలకు ముందు దేశం చాలా ఏళ్ల పాటు అణచివేత, నిరంకుశ పాలనను చూసిందని ఆరోపించారు.

## సైబర్ నేరాల నియంత్రణకు ఆంధ్రప్రదేశ్‌లో పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వేగవంతమైన స్పందనతో పాటు, నేరాలు జరగకముందే గుర్తించి నివారించే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి డా. పి.కె. మిశ్రా అధ్యక్షతన గురువారం జరిగిన 53వ ప్రగతి సమావేశంలో రాష్ట్రంలో చేపడుతున్న సైబర్ నేర నియంత్రణ చర్యలను చీఫ్ సెక్రటరీ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో ఏపీ సచివాలయం నుంచి ఉఅఎఔఉ ఐక్కి ఆకే రవి కృష్ణ, ఖ్కి అధిరాజ్ సింగ్ పాల్గొన్నారు. 14ఇ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయిలో సైబర్ నేరాల సమన్వయం కోసం State Cyber Coordination Centre (S4C) ను ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసినట్లు చీఫ్ సెక్రటరీ తెలిపారు. NCRP, 1930 హెల్ప్లైన్ ద్వారా వచ్చే సైబర్ నేర ఫిర్యాదులపై వేగంగా ఊఇఖ నమోదు చేసేందుకు E&Zero FIR విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు CI–లోని Cyber Crime Police Stationను రాష్ట్ర–esignated Police Stationగా నియమించినట్లు వివరించారు. e&Zero FIRను CCTNSతో అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

**ఎంఆర్ఎం ద్వారా రూ.1.56 కోట నగదు పునరుద్ధరణ**

సైబర్ ఆర్థిక మోసాల బాధితులకు నగదు పునరుద్ధరణను వేగవంతం చేసేందుకు Money Restoration Module (ఎంఆర్ఎం) ను మే 2026లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినట్లు తెలిపారు.

గత మూడు మాసాల్లో యంఆర్ఎం ద్వారా రూ.1.56 కోట్లను బాధితులకు తిరిగి అందించినట్లు చీఫ్ సెక్రటరీ వెల్లడించారు.

**జి.ఆర్.యం ద్వారా 358 ఫిర్యాదుల పరిష్కారం**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో Grievance Redressal Mechanism (GRM) Portal అమల్లో ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ పోర్టల్ ద్వారా 358 ఫిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించారు.

**అక్రమ ఆన్లైన్ కంటెంట్ చర్యలు**

Sahyog Portal ద్వారా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 2,713 Request I–sకు సంబంధించిన 23,181 అక్రమ యుఆర్ఎల్ లపై చర్యలు చేపట్టగా, సంబంధిత ఇంటర్మీడియరీల ద్వారా 20,926 URLలను తొలగించడం లేదా డిసేబుల్ చేయడం జరిగిందని తెలిపారు.

**అంతర్రాష్ట్ర సైబర్ నేరాలపై సమన్వయం**

సమన్వయ పోర్టల్ ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 4,378 CIARsలో 2,609 పరిష్కరించగా, రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు పంపిన 2,959 CIARsలో 2,351 పరిష్కరించినట్లు చీఫ్ సెక్రటరీ తెలిపారు. అదే కాలంలో Samanvaya Portalలో 57 కేసులు, 103 నిందితుల ప్రొఫైల్స్, 1,294 అంతర్రాష్ట్ర లింకేజీలను నమోదు చేసినట్లు వెల్లడించారు.

**Cybercrime Hotspotsపై ప్రత్యేక దృష్టి**

Pratibimb Module ద్వారా ATM ఉపసంహరణలు, Mule Accounts, అనుమానాస్పద మొబైల్ నంబర్లు తదితర వివరాలను విశ్లేషించి సైబర్ నేర హాట్స్పాట్లను గుర్తిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు మాసాల కాల వ్యవధిలో 553 ATM I–s, 16 జిల్లాలు, 3,019 NCRP acknowledgements, రూ.6.85 కోట్ల లావాదేవీలను విశ్లేషించినట్లు తెలిపారు. అలాగే గత ఏడాది జూన్ నుండి డిసెంబర్ వరకు 1,848 Mule Accounts, ఈ ఏడాది జనవరి నుండి మే వరకు 934 Mule Accounts, 335 అనుమానాస్పద మొబైల్ నంబర్లు గుర్తించి తదుపరి చర్యల కోసం సంబంధిత జిల్లాలకు పంపినట్లు వివరించారు.

**500 మంది సైబర్ కమాండో స్ కు శిక్షణ లక్ష్యం**

సైబర్ నేరాల దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచేందుకు ఇప్పటివరకు 13 మంది పోలీసు సిబ్బందికి సైబర్ కమాండో శిక్షణ అందించామని, మరో 60 మందికి పైగా శిక్షణకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొత్తం 500 మంది సైబర్ కమాండ్స్ కు శిక్షణ ఇవ్వడమే రాష్ట్ర లక్ష్యమని చీఫ్ సెక్రటరీ పేర్కొన్నారు. పోర్ట్ ద్వారా సైబర్ దర్యాప్తు, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ ఇంటెలిజెన్స్ తదితర అంశాల్లో నిరంతర శిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

**89,260 సైబర్ అవగాహన కార్యక్రమాలు**

సైబర్ మోసాల నివారణలో ప్రజల అప్రమత్తత కీలకమని పేర్కొంటూ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృత (ఐఈసి) కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 89,260 సైబర్ నేర అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చీఫ్ సెక్రటరీ తెలిపారు.

సైబర్ నేరాల నియంత్రణలో నేరం జరిగిన తర్వాత స్పందన నుంచి నేరం జరగకముందే నివారణ దిశగా రాష్ట్ర వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని, సాంకేతికత, డేటా విశ్లేషణ, అంతర్రాష్ట్ర సమన్వయం, వేగవంతమైన ఫిర్యాదుల పరిష్కారం, నగదు పునరుద్ధరణ, పోలీసు సిబ్బంది సామర్థ్యాభివృద్ధి, ప్రజా అవగాహన ద్వారా సైబర్ నేరాలపై సమగ్రంగా పోరాడుతున్నామని చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ తెలిపారు.

# తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి టీటీడీ సారె

**తిరుత్తణి/తిరుపతి ఆగస్టు6,మనం న్యూస్:** తిరుత్తణి శ్రీ వళ్ళీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి తరపున పట్టు వస్త్రాలను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర గురువారం సమర్పించారు. టీటీడీ అధికారులకు తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయ ఛైర్మన్ శ్రీధర్, జాయింట్ కమిషనర్ శ్రీమతి జానకి, తిరుత్తణి ఆలయ బోర్డు సభ్యులు, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికి పట్టు వస్త్రాలను స్వామివారికి అలంకరించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రాలలో తిరుత్తణి అత్యంత ప్రముఖమైనదని తెలిపారు. టీటీడీ 2006 నుండి ఆడికృతికను పురస్కరించుకుని శ్రీ సుబ్రమణ్యస్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆచారంగా వస్తున్నదని చెప్పారు. స్వామివారి అనుగ్రహంతో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. తిరుపతి పుణ్యక్షేత్రం నుండి సుమారు 50 కి.మీ. దూరంలో తమిళనాడు రాష్ట్రంలో వెలసివున్న ఈ దివ్యక్షేత్రం తమిళులు అత్యంత భక్తి పూర్వకంగా స్తుతించే ''ఆరుపడైవీడు'' లో ఒక్కటి. సురపద్మడనే అసురుని సంహరించి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇక్కడ తన ఉభయదేవేరులైన శ్రీవళ్ళీ, దేవయాని అమ్మవార్ల





సమేతంగా తనికేశన్గా వెలసి భక్తులచే పూజలు అందుకొంటున్నారు.ఈ క్షేత్ర ప్రాశస్త్యంలో మరొక ముఖ్యమైన చారిత్రక నేపథ్యానికి వస్తే ఇక్కడ వెలసి వున్న పుష్కరిణిలో (నంది నది) సర్పరాజు వాసుకి స్నానం ఆచరించి సముద్ర మథనం సమయంలో మందర పర్వతానికి తనను తాడుగా ఉపయోగించి దేవాసురులు అమృతం కోసం చిలుకుతున్నప్పుడు ఏర్పడిన గాయాల నుండి ఉపశమనం పొందాడు. ఈ ఆలయంలో నిర్వహించే అనేక ఉత్సవాలలో ఆడికృత్తిక అత్యంత ప్రముఖమైనది. ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూలతో అలంకరించిన కావడులను ఎత్తుకు వెళ్ళి మొక్కుబడలు చెల్లించడం విశేషం.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష – రూ.3లక్షల జరిమానా

## తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి



**తిరుపతి ఆగస్టు 6 మనం న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజె కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 72/2018 కేసులో ఈ ముద్దాయి కరకంబాడీ ఫారెస్ట్ బీటు, కృష్ణాపురం ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని ఎర్రచందనం దుంగలతో అశోక్ కుమార్ అనే వ్యక్తి అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, తిరువన్నామలై జిల్లా చెంగం తాలూకాకు చెందిన వాడు. ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 3లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# వ్యసనాల కోసం వరుస చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర గజ దొంగ అరెస్ట్

- రూ.14.87 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం
- వెంకటగిరి, డక్కిలి ప్రాంతాల్లో జరిగిన వరుస చోరీల కేసులను (80 ) ఛేదించిన పోలీసులు
- దీర్ఘకాల నిఘా, సాంకేతిక ఆధారాలు, క్షేత్రస్థాయి సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్న ప్రత్యేక బృందం



తిరుపతి ఆగస్టు 06 మనం న్యూస్: జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా దొంగతనాల నియంత్రణ, నేరస్థుల అరెస్టుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో వెంకటగిరి పోలీసులు మరో కీలక విజయాన్ని నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 80 కి పైగా చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.14.87 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు.అంతర్రాష్ట్ర గజ దొంగ వివరాలు: కరక రాజాబాబు (47), అనకాపల్లి జిల్లాకు చెందినవాడు. వ్యసనాలకు బానిసైన అతను డబ్బు అవసరమైనప్పుడల్లా రైళ్లలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడేవాడు. గతంలో దేవాలయాల హుండీలు, గృహచోరీలు, రైళ్లలో ప్రయాణికుల వస్తువుల దొంగతనాలు సహా అనేక నేరాలకు పాల్పడి, పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించాడు.వెంకటగిరి, డక్కిలి ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వరుస చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారాన్ని సమన్వయం చేస్తూ నిందితుడి కదలికలను నిరంతరం పర్యవేక్షించారు.నిందితుడి వద్ద నుంచి సుమారు 64 గ్రాముల బంగారం, మరియు 3 కిలోల 400 గ్రాముల వెండి ఆభరణాలు, స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి ఆభరణాల మొత్తం విలువ సుమారు రూ.14.87 లక్షలుగా అంచనా వేశారు. ఈ స్వాధీనంతో వెంకటగిరి, డక్కిలి ప్రాంతాల్లో నమోదైన కేసులలో 06 చోరీ కేసులు మరియు బాపట్లలో నమోదైన 02 చోరీ కేసులు ఛేదించబడ్డాయి.జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎ.శ్రీనివాసులు, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో, వెంకటగిరి సీఐ ఎం.రోశయ్య, వెంకటగిరి ఎస్ఐ టి.స్వరూప్, బాలాయపల్లి ఎస్ఐ డి.సురేష్బాబు, డక్కిలి ఎస్ఐ బ్రహ్మనాయుడు,వారి సిబ్బంది గిరిబాబు, రాజేంద్ర ప్రసాద్ ల సమన్వయంతో పై ముద్దాయిని గుర్తించి, అరెస్టు చేయడమైనది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూనేరాలకు పాల్పడి కొంతకాలం తప్పించుకున్నప్పటికీ, చట్టం నుంచి ఎవరూ శాశ్వతంగా తప్పించుకోలేరు. ఆస్తి నేరాల నియంత్రణకు తిరుపతి జిల్లా పోలీసు శాఖ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిఘా వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరస్తులపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ప్రజలు తమ నివాస గృహాల్లో తగిన భద్రతా చర్యలు పాటించడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్-112 లేదా సమీప పోలీసు స్టేషన్కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలి. అలాగే, అధిక

మొత్తంలో నగదు, విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలను ఇళ్లలో నిల్వ ఉంచకుండా వీలైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలి. అత్యవసరంగా తమ నివాస గృహాలను విడిచి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో, స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని ఎల్ హెచ్ ఎంఎస్ సేవలను వినియోగించుకోవడం ద్వారా ఆస్తి నేరాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి' అని సూచించారు.

# తిరుపతిలో శాంతిభద్రతలు కాపాడాలి

## పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

## పి మురళి

## త్వరలో అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం

## ఎస్ పి, కలెక్టర్ ని కలిసి సమస్యలను వివరిస్తాం

**తిరుపతి ఆగస్టు 6 మనం న్యూస్:** తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రం వేలాది మంది భక్తులు ప్రతిరోజూ తిరుపతికి వస్తుంటారు వెళుతుంటారు ఎక్కడ జరిగే ఏ ఘటన అయినా దేశవ్యాప్తంగా ప్రభావం



చూపిస్తుంది తిరుపతిలో శాంతిభద్రతలు కాపాడటం కానీ భూకబ్జాలు అరికట్టడంలో కానీ దౌర్జన్యాలు గంజాయి మహిళలకు రక్షణ విద్యార్థి యువత సక్రమమైన మార్గంలో ఉంచవలసిన బాధ్యత పోలీసులపై ఉంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పి మురళి ఒక ప్రకటనలో తెలిపారు

కానీ తిరుపతిలో జరుగుతున్న విషయాలను నిషితంగా పరిశీలన చేస్తే అధికార పార్టీ చాలా దుందుడుకుగా వ్యవహరిస్తుందని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని భూకబ్జాలకు పాల్పడే వారికి వత్తాసుగా నిలుస్తున్నట్టుగా కనిపిస్తున్నదని అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబు జారీగా ఉండే విధంగా ఉండాలి తప్ప ప్రజలపై దౌర్జన్యాలు చేసే విధంగా ప్రజల అభిప్రాయాలకు విలువ లేనివిధంగా వ్యవహరించడం సరైనది కాదని తిరుపతి పవిత్రతకు భంగం కలిగే రీతిలో అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని ఇది సరైనది కాదని మురళి అన్నారు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల కాలంలో తిరుపతిలో అలజడి ప్రారంభమైందని ఆటో వీధి వర్తక వ్యాపారులు పై దౌర్జన్యాలు పెరిగాయని దందాలు వసూలు చేస్తున్నారని దౌర్జన్యాలు పెరిగాయని ఇవన్నీ చూస్తూ పోలీసులు అధికార పార్టీ నాయకుల కను సన్నల్లో చూస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని వీటిని చూస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఊరుకోదని త్వరలోనే తిరుపతి నగరంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతో కలిపి ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తిరుపతి శాంతి పద్ధతులు చర్చించి పోరాట కార్యక్రమానికి రూపకల్పన చేస్తాము అని తిరుపతి ఎస్పీ గారిని కలెక్టర్ గారిని కలిసి సమస్యలను వివరిస్తామని ఆయన అన్నారు.

# నాయుడుపేట సెజ్లో రూ.3,000 కోట్ల పెట్టుబడితో ప్రీమియర్ ఎనర్జీస్ 7 గిగావాట్ల సోలార్ సెల్ తయారీ ప్లాంట్

## త్వరలో ప్లాంట్ ప్రారంభం . . నిర్మాణ దశలో 4,500 మందికి ఉపాధి

## ఉద్యోగుల కోసం అత్తివరం వద్ద అందుబాటు ధరలో గృహ నిర్మాణం

## జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, ఆగస్టు 6మనం న్యూస్: నాయుడుపేట సెజ్లో రూ.3,000 కోట్ల పెట్టుబడితో ప్రీమియర్ ఎనర్జీస్ 7 గిగావాట్ల సోలార్ సెల్ తయారీ ప్లాంట్ నిర్మాణం తో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి లభించనుందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. భారతదేశంలో ప్రముఖ సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ సంస్థగా ఉన్న ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ నాయుడుపేట సెజ్ పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న 7 గిగావాట్ల సోలార్ సెల్ తయారీ ప్లాంట్ పురోగతి పై సంస్థ ప్రతినిధులు గురువారం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ను కలిసి వివరించారు. ఈ సమావేశంలో ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ డైరెక్టర్లు రేవతి రోహిణి, సుధీర్ రెడ్డి మూలా, సంస్థ సలహాదారు రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



నాయుడుపేట సెజ్లో ఏర్పాటు చేస్తున్న 7 గిగావాట్ల సోలార్ సెల్ తయారీ ప్లాంట్లో ఇప్పటి వరకు సుమారు రూ.3,000 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు సంస్థ ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. ప్లాంట్ నిర్మాణ దశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు. ప్లాంట్కు అవసరమైన విద్యుత్ సరఫరాను ఎపిటిఆర్ఎస్ సిఐ, ఎపిఎస్ పిడిసిఎల్ ద్వారా ఆగస్టు 5వ తేదీన అందుకున్నట్లు సంస్థ ప్రతినిధులు కలెక్టర్కు వివరించారు. దీంతో ప్లాంట్లో ఇన్స్టలేషన్, కమిషనింగ్ తదితర పనులను వేగవంతం చేసి, రానున్న రెండు నెలల్లో ప్లాంట్ను ఉత్పత్తికి సిద్ధం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు వివరించారు. ప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభమైన అనంతరం 3,000 మందికి పైగా ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. స్థానికంగా నైపుణ్యం కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, పరిశ్రమ ద్వారా పరోక్షంగా కూడా మరిన్ని ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయని వివరించారు. ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ తమ ఉద్యోగుల కోసం ఓజిలి మండలం అత్తివరం గ్రామంలో అందుబాటు ధరలో నివాస గృహాలను అభివృద్ధి చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల నివాస అవసరాలను తీర్చేందుకు చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ను కోరారు

# తల్లిపాలే శిశువుకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవితానికి తొలి అడుగు

- తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి
- తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లి, కుటుంబ సభ్యుల్లో అవగాహన కల్పించాలి:జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్





**తిరుపతి, ఆగస్టు 6 మనం న్యూస్:** తల్లిపాలు శిశువుకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవితానికి బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్య సంరక్షణపై తల్లులు, కుటుంబ సభ్యులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, జిల్లాలో తల్లిపాల అందజేతకు సంబంధించిన పరిస్థితి, ఇంకా మెరుగుపరచాల్సిన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక ఇతివృత్తంతో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది ఇతివృత్తంపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలను ప్రారంభించడం ద్వారా తల్లి-బిడ్డల మధ్య బలమైన అనుబంధం ఏర్పడటంతో పాటు, శిశువుకు ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన తొలి పునాది ఏర్పడుతుందని అన్నారు. సాధ్యమైనంత త్వరగా, వైద్యపరంగా అనుకూల పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాల సందర్భంలో వీలైనంత త్వరగా తల్లిపాలను ప్రారంభించేలా చూడాలని, సిజేరియన్ లేదా ఇతర వైద్య పరిస్థితులలో కూడా తల్లి, శిశువు పరిస్థితులను బట్టి వైద్యుల సూచనల మేరకు తల్లిపాలను ప్రారంభించేలా తల్లులను ప్రోత్సహించాలని తెలిపారు. తల్లులకు కేవలం మౌఖికంగా సూచనలు ఇవ్వడం కంటే, తల్లిపాలు పట్టించే సరైన విధానం, శిశువును సరైన పొజిషన్లో ఉంచడం, ల్యాచింగ్ విధానం తదితర అంశాలను ప్రదర్శనల ద్వారా, చిత్రాలు, చార్టుల సహాయంతో సులభంగా అర్థమయ్యేలా వివరించాలని అధికారులను ఆదేశించారు. శిశువు తల్లిపాలను సరిగా పట్టుకోకపోవడం, తల్లికి సరైన పొజిషన్ తెలియకపోవడం వంటి కారణాల వల్ల తల్లిపాలివ్వడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అందువల్ల ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తల్లులకు వ్యక్తిగతంగా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఐసిడిఎస్ వసంతా బాయి, టాటా ట్రస్ట్ విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై చంద్రగిరిలో వైఎస్ఆర్సీపీ నిరసన దీక్ష..!

**చంద్రగిరి ఆగస్టు 6మనం న్యూస్:** డీఎస్సీ-2025 నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలు, అవినీతి పై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో గురు వారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజక వర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన రిలే, నిరసన దీక్షకు పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి సంఘీభావం తెలిపారు. దీక్ష ఆరంభంకు ముందు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దీక్షా శిబిరంకు చేరుకుని పార్టీ నేతలతో కలిసి దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను అన్ని విధాలుగా మోసం చేసిందని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు.డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల భవిష్యత్తుతో చంద్ర బాబు ప్రభుత్వం చెలగాటమాడిందని ఆరోపించారు. 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించే క్రమంలో చేపట్టిన డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తిగా అక్రమాలు, అవినీతికి వేదికగా మార్చారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జగనన్న ఒక లక్ష మందికిపైగా గ్రామ సచివాలయ ఉద్యోగులను నియమించినా ఎక్కడా ఒక్క విమర్శ రాలేదన్నారు. శాప్ ఆధ్వర్యంలో ప్రత్యేక జీవోలు తీసుకొచ్చి సంబంధం లేని క్రీడలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా నిజమైన అర్హులు ఉద్యోగం లేకుండా నష్టపోయారన్నారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.



# అన్ని విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

## టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి

**తిరుమల,ఆగస్ట్ 06, మనం న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను సెప్టెంబర్ 15 నుండి 23వ తేదీ వరకు తిరుమలలో వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశంలో ఆయన, టీటీడీ జేఈవో డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడుతో కలిసి వివిధ శాఖల ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సుల సంఖ్యను అవసరానికి అనుగుణంగా పెంచాలని సూచించారు. వాహనాల పార్కింగ్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే పార్కింగ్ స్థలాలను కేటాయించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు.

చిన్నారులు తప్పిపోకుండా చైల్ ట్యాగ్ల పంపిణీని విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యుత్ కేబుళ్లు, తాత్కాలిక విద్యుత్ వ్యవస్థల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా గరుడ వాహనం, చక్రస్నానం రోజున అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు.

అదేవిధంగా అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలను



ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం తిరుపతి జేఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతిలో చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఇప్పటికే సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో 25 రాష్ట్రాలకు చెందిన కళా బృందాలతో పాటు సింగపూర్, జర్మనీ నుండి కూడా కళా బృందాలు విచ్చేసేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు. ఈ సందర్భంగా సీవీఎస్వో, జిల్లా ఎస్పీ బ్రహ్మోత్సవాల్లో భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్ ఛార్జ్ సీఈ మనోహరం, డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, భాస్కర్, సీఎంఓ డాక్టర్ కుసుమ కుమారి, డీఎఫ్వో ఫణి కుమార్ నాయుడు, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్విమ్స్- టిటిడి ప్రాణదాన పథకం క్రింద 417 మంది పేదరోగుల ఎంపిక

**తిరుపతి ఆగస్టు 6 మనం న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) లో గురువారం స్విమ్స్ పాత డైరెక్టర్ కార్యాలయం కమిటి హాల్ నందు శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన పథకం ఎంపిక కమిటీ స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డ్యా ఆర్.వి.కుమార్ అధ్యక్షతన జరిగింది.పద్మావతి చిన్న పిల్లల హృదయలయ డైరెక్టర్ డ్యా శ్రీనాధ్ రెడ్డి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డ్యా రామ్, ఆర్.ఎం.ఓ. డ్యా కోటిరెడ్డి, బర్డ్ హాస్పిటల్ ఆర్.ఎం.ఓ. డ్యా రామూర్తి, రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డ్యా సుబ్బలక్ష్మి, మెటర్నటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డ్యా శ్రీనివాసులు, స్విమ్స్కు చెందిన సంబంధిత విభాగాధిపతులు డాక్టర్లు, సిబ్బంది పాల్గొని 417 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. పేషంట్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగింది.



కార్డియాలజి -12, కార్డియో థొరాసిక్ - 27, ఇ.ఎన్.టి.-03, జనరల్ సర్జరి -27, మెడిసిన్- 11, మెడికల్ ఆంకాలజీ-12, నెప్రాలజి-130, న్యూరాలజి -43, న్యూరో సర్జరీ-56, గైనకాలజి -22, రేడియాలజీ-01, రేడియేషన్ ఆంకాలజీ-04, గ్యాస్ట్రో ఎంట్రాలజీ -63, సర్జికల్ ఆంకాలజీ -3, యురాలజీ -02, ఎమర్జెన్సీ మెడిసిన్-01 మొత్తం 417మంది పేషెంట్లను ఎంపిక చేయడం జరిగింది. పేద రోగులకు ప్రాణదానం క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహాయం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యానికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయుతనిచ్చే టి.టి.డి. ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించలన్నారు.

## ప్రశ్నల పరాగం

కాలం గాజు గిన్నెలో దాచిన పగుళ్లను
యువతరం వేళ్లు చదవడం మొదలెట్టాయి!

లీకైన ప్రశ్నాపత్రం -
కేవలం ఒక పరీక్ష కాదు
భవిష్యత్తు నుదుటిపై పట్టిన కాల గ్రహణం!

ప్రతి నిరుద్యోగి కన్నూ
దేశపు పటంలో తెరుచుకున్న
ఒక కొత్త సరిహద్దు!

నిశ్శబ్దం ఇక గ్రంథాలయపు దుమ్ము కాదు,
మన శ్వాస అడుగుతున్న
రాజ్యాంగపు తెల్లని ఖాళీ!

ఈ రోజు వీధుల్లో నడుస్తున్నది
విద్యార్థులు కాదు
రేపటి చరిత్రకు ముందుమాట
రాస్తున్న ప్రశ్నల పరాగం!

గాలిలో ఎగురుతున్న నిరసన స్వరాలు
రేపటి చైతన్యానికి నూతన విత్తనాలు!

అధికారం అల్లిన ఇనుప బారికేడ్లు
భయంతో పేర్చిన తాత్కాలిక సాలెగూళ్ళు!

వాటిని చేతులతో కాదు...
యువతరం తమ ప్రకాశించే
రేపటితో చీరేస్తోంది!

నేల పాలు చేసిన విశ్వాసపు బూడిద నుంచే
ప్రతిఘటన తన మొదటి
శ్వాస తీసుకుంటోంది!

ఈ ప్రశ్నల మొలకను ఏ అధికార బలమూ
మట్టిలో శాశ్వతంగా పాతిపెట్టలేదు!

**- యం డి. ఉస్మాన్ ఖాన్**
9912580645

# అణు నిరాయుధీకరణకు అడ్డుగోడ అగ్రరాజ్యాలే




అణ్వాయుధాలు మానవాళిని ఎన్నిసార్లైనా నాశనం చేయగల శక్తిని కలిగి ఉన్నాయని ప్రపంచం ఎనిమిది దశాబ్దాల క్రితమే గ్రహించింది. అందుకే రెండో ప్రపంచ యుద్ధం అనంతరం అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టేందుకు, ఇప్పటికే ఉన్న ఆయుధాలను తగ్గించేందుకు అనేక అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. అయినప్పటికీ, అణ్వాయుధాలు తగ్గాల్సిన చోట మరింత ఆధునీకరించబడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం సాంకేతిక లోపాలు కాదు. అగ్రరాజ్యాల రాజకీయ ద్వంద్వ వైఖరే.

ప్రపంచ శాంతి, అణ్వాయుధ నిరాయుధీకరణ గురించి అత్యధికంగా మాట్లాడే దేశాల్లో అమెరికా ముందుంటుంది. అయితే దాని మాటలకు, ఆచరణకు మధ్య ఉన్న అంతరమే అంతర్జాతీయ అణు వ్యవస్థపై విశ్వాసాన్ని బలహీనపరిచింది. ఇతర దేశాలు అణ్వాయుధాలను అభివృద్ధి చేస్తే ప్రపంచ భద్రతకు ముప్పు అని హెచ్చరించే అదే అమెరికా, తన వద్ద వేలాది అణ్వాయుధాలను నిల్వ ఉంచుకోవడాన్ని జాతీయ భద్రత పేరుతో సమర్థించుకుంటుంది. ఇదే ద్వంద్వ ప్రమాణం అనేక దేశాల్లో అసంతృప్తిని పెంచింది.

మానవ చరిత్రలో యుద్ధంలో అణుబాంబును ప్రయోగించిన ఏకైక దేశం అమెరికా. 1945 ఆగస్టు 6న హిరోషిమాపై, ఆగస్టు 9న నాగసాకిపై అణుబాంబులు వేయడంతో లక్షలాది మంది అమాయక పౌరులు తక్షణమే లేదా తరువాత రేడియోధార్మిక వికిరణాల ప్రభావంతో ప్రాణాలు కోల్పోయారు. ఆ విధ్వంసం మానవ నాగరికతకు చెరగని మచ్చగా మిగిలిపోయింది. యుద్ధాన్ని త్వరగా ముగించడానికే ఈ చర్య తీసుకున్నామని అమెరికా అధికారికంగా చెప్పినప్పటికీ, కొందరు ప్రముఖ చరిత్రకారులు దీనిని అప్పటి సోవియట్ యూనియన్కు అమెరికా తన సైనిక శక్తిని ప్రదర్శించిన చర్యగా కూడా విశ్లేషిస్తారు. కారణాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నా, అణ్వాయుధాలను యుద్ధంలో ఉపయోగించిన ఏకైక దేశం అమెరికానే అన్నది మాత్రం చారిత్రక సత్యం.

1968లో రూపొందిన అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం ప్రపంచాన్ని రెండు వర్గాలుగా విభజించిందనే విమర్శ మొదటి నుంచే ఉంది. అప్పటికే అణ్వాయుధాలు కలిగిన ఐదు దేశాలకు ప్రత్యేక హోదా కల్పించి, మిగిలిన దేశాలకు మాత్రం పరిమితులు విధించడం సమానత్వ సూత్రానికి విరుద్ధమని అనేక దేశాలు అభిప్రాయపడ్డాయి. అణ్వాయుధ దేశాలు నిరాయుధీకరణకు కట్టుబడి ఉంటామని ప్రకటించినప్పటికీ, ఆ దిశగా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేకపోయాయి.

ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం అణ్వాయుధాల్లో దాదాపు తొంభై శాతం అమెరికా, రష్యా దేశాల వద్దనే ఉన్నాయి. ఒకవైపు నిరాయుధీకరణ గురించి మాట్లాడుతూనే, మరో వైపు తమ అణ్వాయుధ వ్యవస్థలను ఆధునీకరించడం ప్రపంచానికి విరుద్ధ సంకేతాలను




పంపుతోంది. అణ్వాయుధాలు తమకు అవసరమని, ఇతర దేశాలకు మాత్రం అవసరం లేదని పరోక్షంగా చెప్పే ఈ విధానం అంతర్జాతీయ వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బ తీస్తోంది.అంతర్జాతీయ ఆయుధ నియంత్రణ వ్యవస్థను బలహీనపరిచిన నిర్ణయాల్లో కూడా అమెరికా పాత్ర ప్రస్తావనీయమే. 2002లో క్షిపణి నిరోధక వ్యవస్థల పరిమితి ఒప్పందం నుంచి వైదొలగడం, 2018లో ఇరాన్‌తో కుదిరిన ఉమ్మడి సమగ్ర కార్యాచరణ ఒప్పందంను విడిచిపెట్టడం, 2019లో అమెరికా-రష్యా మధ్య ఉన్న మధ్యశ్రేణి అణు క్షిపణుల నిర్మూలన ఒప్పందం ముగియడానికి దారితీసిన పరిణామాలు ప్రపంచ భద్రతా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపాయి. అదే సమయంలో రష్యాపై కూడా ఈ ఒప్పంద ఉల్లంఘన ఆరోపణలు వచ్చాయి. ఇరాన్‌పై జరిగిన యుద్ధం అంతర్జాతీయ రాజకీయాల్లో మరో ముఖ్యమైన ఉదాహరణ. వినాశక ఆయుధాలు ఉన్నాయనే ఆరోపణలతో యుద్ధం ప్రారంభమైనప్పటికీ తరువాత అలాంటి ఆయుధాలు కనుగొనబడలేదు. అయినప్పటికీ లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక దేశం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర సంక్షోభంలోకి వెళ్లింది. ఈ సంఘటన ప్రపంచవ్యాప్తంగా అమెరికా విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తింది.

లిబియా, ఇరాక్ వంటి దేశాల్లో జరిగిన పరిణామాలు, అలాగే 1994లో అణ్వాయుధాలను వదులుకున్న ఉక్రెయిన్ తరువాత రష్యా దాడులను ఎదుర్కొన్న పరిస్థితి ప్రపంచ భద్రతా వ్యవస్థపై కొత్త సందేహాలను సృష్టించాయి. ఈ పరిణామాలు అంతర్జాతీయ భద్రతా హామీల విశ్వసనీయతపై విస్తృత చర్చకు దారితీశాయి. కొందరు వ్యూహాత్మక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఇవి కొన్ని దేశాల్లో అణ్వాయుధాలే అంతిమ రక్షణ అనే భావనను బలపరిచాయి. ఇది అణ్వాయుధ నిరాయుధీకరణ లక్ష్యానికి ఎదురుదెబ్బగా మారింది. అయితే ఈ సంక్షోభానికి అమెరికా ఒక్కటే కారణమని చెప్పడం సరైంది కాదు. రష్యా, చైనా, ఉత్తర కొరియా వంటి దేశాలు కూడా తమ అణ్వాయుధ సామర్థ్యాన్ని నిరంతరం పెంచుకుంటున్నాయి. అయినప్పటికీ ప్రపంచ రాజకీయాల్లో అత్యధిక ప్రభావం కలిగిన దేశంగా అమెరికాపై నైతిక బాధ్యత మరింత ఎక్కువ. ప్రపంచానికి సూచించే ప్రమాణాలను ముందుగా తానే పాటించినప్పుడే ఆ నాయకత్వానికి విశ్వసనీయత లభిస్తుంది.

ప్రపంచానికి ఇప్పుడు అవసరమైనది కొత్త ఆయుధాల పోటీ కాదు; కొత్త విశ్వాసం. అణ్వాయుధ దేశాలన్నీ 'ఏ దేశంపైనా ముందుగా అణ్వాయుధాలను ప్రయోగించము' అనే విధానాన్ని స్వీకరించే దిశగా కదలాలి. అణుశక్తి వినియోగాన్ని పర్యవేక్షించే అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తనిఖీలను మరింత పారదర్శకంగా, వివక్ష లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలి. అలాగే కృత్రిమ మేధస్సు ఆధారిత స్వయంచాలిత వ్యవస్థల ద్వారా అణ్వాయుధాల నియంత్రణ జరగకుండా స్పష్టమైన అంతర్జాతీయ నిబంధనలు రూపొందించాలి.


అణ్వాయుధాలు ఏ దేశానికీ శాశ్వత భద్రతను ఇవ్వవు. అవి పరస్పర వినాశనాన్ని మాత్రమే హామీ ఇస్తాయి. అగ్రరాజ్యాలు తమకు ఒక న్యాయం, మిగిలిన ప్రపంచానికి మరో న్యాయం అనే ద్వంద్వ వైఖరిని విడిచిపెట్టి, నిజమైన నిరాయుధీకరణ దిశగా ముందడుగు వేసినప్పుడే అణ్వాయుధ రహిత ప్రపంచం అనే లక్ష్యం వాస్తవ రూపం దాల్చుతుంది.

**- డి జె మోహన రావు**
8247045230

# నాకేంగాదులే అనుకుంటే 'పీకే'టోళ్లుంటరు...



గానడ్మ అయితారం అంబటాల్లకు నెత్తెంటికలు సిక ముడిసే తట్టుగ పెరినగియని, మా ముసల్ది ఊకె గునుసుతంటె బాల్ కొట్టిద్దామని మంగలైనతాన్కి బోయిన. ఆడ సుత మంది జిబజిబనేతట్టు గున్నరు. ఆడ బొచ్చెడు మంది నా అసొంటోల్లు కూసోని బాతకాని కొడ్తాండ్లు. అండ్ల నా సాయితగాల్లు సుతం ఉన్నలు. అన్ని తరీకల ముచ్చట్లు నడుత్తన్నయ్. గండ్ల ఒకాయిన ఆనా కాలంల యెండలుగొట్టుడు,సలికాలంల సెము టలు వెట్టుడసొంటి ఇచ్చంత్రాల ముచ్చట్లన్నీ మునుం బెట్టిండు. ఇంకొకాయిన జెప్పే పరాసి కాల ముచ్చట్లకు అందరు పలగవడి నవ్వు తాండ్లు. మల్లొకాయిన బలమంతుడ నాకేమిటి... సలిసీమల సేతసిక్కి సావదె సుమతీ అని పొల గాండ్లు జడ్సుకునేతట్లుగా రాగమెత్తుకున్నడు. యే జరసైసు. ఒవ్వలన్న ఇంటండ్లా!లేరా!! అన్జా సుడు లేదా! !నువ్వే మన్న గద్దరన్నవా? లేపోతే గోరేటెంకన్నవా? కీసుపిట్టలెక్క ఒక్కటే ఒర్రుడని గప్పుడే ఆడికచ్చిన లచ్మన్ సురుకంటించిండు.




సరెగని లచ్మన్ సారు గీనపాడిన పద్దెంల ఉన్న ముచ్చట అసలు సంగతేందో జర సమఝై తట్టు సెప్పలేవో..అని గాయిన సాయితగాడు అడి గిండు. యే గదాంట్ల సెప్పనీకేమున్నదే! యెసొంటి మనిసైనా,యెంత సిరిమంతులైనా, రాజిర్కమైన యెల్లకాలం అల్లయే నడ్వయ్ గదా! పతి దాన్కో లెక్కుంటది. గదాంతోని వోవాలే. నేను తోపును, నన్నెవ్వలేంజేయలేరనుకుంటే. యెప్పుడోసారి బొక్క బోర్ల వడ్తరని లచ్మన్ అన్నడు.

గిట్ల నే గీ నడ్మ డిల్లీ జంతర్ మంతర్ తాన దినాలకానంగ జర్గిన లొల్లి యెరుకున్న దేనా యే. 'సావుదప్పి కన్నులొట్టవాయెనన్నట్టు' అండ్ల కెల్లి మన్దేస సర్కారు బయట పడిందో! లేదో!!యెంటనే మూడు జాగలల్ల అసెంబ్లీ ఎలచ్చన్లు జర్గినయ్. గండ్ల యెవలు గెలిసిండ్లో సూత్తె కండ్లు వెయ్‌తిర్గుతయ్. గా మూడిట్లల్ల ఒక దాంట్ల గదే గా 'బంకీపూర్' నుంచి ఎలచ్చన్ల అందరి పంచాంగం జెప్పే ప్రశాంత్ కిశోర్ (పీ.కే)గెలిసిండు. యెంటనే ఆ... గదేంది యెవలో ఒకరు గెలుత్తరు. గండ్ల ఇచ్చంత్రమే ముంది? అన్న.. పురాగ ఇనవా? కాల్లల్ల కట్టెవెట్టినట్టు అడ్డం బడ్తవ్. గా బంకీపూరనేది పువ్వు గుర్తుకు పెట్టని కోట. గా పువ్వు గుర్తు మీనగా పువ్వు గుర్తు ఇప్పటి పాల్టి పెబ్బే గాయిన అయ్య కల్సి ఎనిమిది మాట్ల గెలిసిర్రు. గాయిన పాల్టి పెబ్బె కాంగనే యే గ సీటు మన్దేనాయే గాడ మనం కుక్కను నిలవెట్టిన గెలుత్తది, గా దంట్లో తండ్లాడేదేంలేదనే గమండీతోని ఉన్నరు. గ పీకె ఇంక బొద్దింకలు కలగల్సి మొగులు మీన ఉన్న పువ్వోల్లను,బూమ్మీనకు దించిర్రు.

గందుకనే నాకంటే తోపు యెవ్వల్లేరనుకుంటే గిట్లనే బోర్ల బొక్కలవడుతరు.అని లచ్మన్ అనగానే దునియా మొత్తం మీన యెక్వ మంది ఉన్న పాల్టి గదా! గట్లెట్లైంది? అని నేనడిగిన. ఇగ ఇను కర్నని సావుకు యెన్ని కార్నాలున్నయో గీ దీన్కి సుత గన్నున్నయ్. వాల్లకు ఉన్న గమండీ తోని పోటీ చేసేటోల్లను ఊకె ఊకె మార్చిన్రు గట్లనే ఎట్లైనా మనం గెల్తన్నం గదా అనుకోని లైట్తీసుకున్నరు. ఇగ మునుపటి తరీకనే పచారం, ఇంక అయ్యవోతే కొడుకు, కొడుకువోతే మల్ల ఆల్ల ఇంట్లోల్ల రాజిర్కానికి జనం ఇట్టపడలే. బిహారుల లంచ గొండోల్లు సానా పెరిగిండ్లంట, గట్లనే పాత ముక్కెమంతిరి సుత పసారం సెయ్యలేదంట. ఇంక సదుకున్న పొలగాండ్లకు నౌకర్లు సుత దొర్కుత లేవాయే. గియ్యన్నోలెక్కగా నౌకర్లేని పొలగాండ్లు బొద్దిం కలై సెంటరోల్లను గద్దె దించాలని సూడవట్రి. గాల్లకు మోకా దొరికింది ఊకుంటరా? ఇంకా పట్నం పాల్టీగా పిల్సుకునే బాజాపాకు గా పట్నవోల్లు, ఆల్లు నమ్ముకున్న కులాల వోల్లు గట్టి టోకరా యిచ్చిండ్లు.

గియ్యన్నిటికి సాయితగా పికే పసారం అన్ని పాల్టీలకన్న రొండు నెల్ల ముందుగా సురుజేసిండు, గల్లీ గల్లీ దిరిగిండు, మొహల్లదర్బార్లు వెట్టిండు. అక్కడున్న జనాల యిబ్బంది లేంటియో సెప్పిండు. కొత్తకొత్త పసార తరీకలు బెహత్తరీన్‌గా జేసిండు. రాముని గుడి కోసం అచ్చిన పైసలు మెక్కిన సంగతి బాగా సెప్పిండు. పెత్రోలుకు సాయితగా సరుకులు పైసలు వెర్గుడు జనాలు సోచాయించేతట్ల జెప్పిండు. లోపాయికారిగ ఆర్జేడీ పాల్టీ లీడర్లు అస్సలు పసారం జెయ్యలేదు. ఇంక గీ పికెకు కల్సచ్చిన ముచ్చటేందంటే యే గీ ఒక్కసీటుతోని సర్కారుకేమన్నా ముప్పున్నదా? పాడా! అని సానా తక్వమంది ఓట్లేసిండ్లు. గట్లనే పాపంగ పికె మునుపు ఓడిపోయిండనేది సుత ఉండి ఉంటది. యేది యెట్లున్న జనాలు అవసరాలు పట్టిచ్చు కోకుండ, అల్లుసెప్పేది ఇనిపిచ్చుకోకుండ,మా ఓట్లు మాకున్నయ్. మా దేవుల్లు గెలిపిత్తలు అనుకుంటే గిట్లనే ఐతయ్. జనాల ఆసలు నిరాసలైనపుడు కొత్త కొత్త ఆలోసన్లతోని కొట్లాడుతలు. గాల్లను పోలీసులతోటి అనుగదొక్కుతమనుకుంటె ఇంకింత పైకి లేత్తరు. గట్లైతే ఆల్లందరు ఒక్కటైతే ఇగో గిట్లైతది. మన్తో ఉన్న మనుసులు కావచ్చు,మన్లో ఉన్న గమండీ కావచ్చు, మనం సెప్పేదాన్కి, సేసేదాన్కి ఉన్న తేడా కావచ్చు. నేనింతే నేను మారను అంటే మార్సేదానికి జనాలు తయారుగుంటరు. సర్కారు సక్కగ పన్జెయ్యకుంట ఇరాం లేకుంట ఇబ్బందులు వెడ్తండ్లని, పతిపచ్చాలు కుట్రలు జేత్తండ్లని ఇంకెండ్లు జెప్తలు. గిదంత'మన మొకం మంచిగ లేక అద్దాన్ని నాలకేసి కొట్టినట్లని'పిత్త లేదా! అని లచ్మన్ ఆపేసి ఇగవోతన్న అనుకుంటవోయిండు. నా సవురం జేసుడు యాదికచ్చి,యేర సవురం సేత్తవా?సెయ్యవురా? ఆకలైతందిరా...సెనార్థులు...

**- మీస రాజమల్లయ్య**
9491319904

# భావోద్వేగభరిత 'తస్లీమా నస్రీన్'



తాను నమ్మిన విశ్వాసాల కోసం, విలువల కోసం ఎన్నో వివాదాలు తలెత్తిననూ, ఎన్నో బెదిరింపులు వచ్చిననూ, దేశ బహిష్కరణలు, ఫత్వాలు మొదలైన వాటన్నింటిని ఎదుర్కొని ముందుకు సాగిన ధీశాలి తస్లీమా నస్రీన్. ఆమె వృత్తిరీత్యా పిజీషియన్. ప్రవృత్తి రీత్యా రచయిత్రి. తన రచనలతో ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. తస్లీమా నస్రీన్ బంగ్లాదేశ్‌లోని మిమెన్‌సింగ్‌లో 1962 లో జన్మించి మత ఛాందసవాదాన్ని ప్రతిఘటిస్తూ మహిళా హక్కులు, భావస్వేచ్ఛ, సమానత్వం, సెక్యులరిజం కోసం పిడికిలి బిగించి ఆ దిశగా ఉద్యమిస్తూనే ఉన్నారు.



తస్లీమా నస్రీన్ 1993లో రాసిన 'లజ్జ' అనే నవల అంతర్జాతీయ గుర్తింపు పొందింది. కాని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ నవలని నిషేధించింది. 'మత గ్రంథాలు సమకాలీన సమాజానికి అప్రస్తుతంగా ఉన్నాయి' అని పేర్కొన్న కారణంగా తస్లీమా నస్రీన్ దేశ బహిష్కరణకు గురయ్యారు. దేశంలోని మత పెద్దల నుండి అనేక బెదిరింపులు ఆమె ఎదుర్కొన్నారు. ఫలితంగా ఆమె 1994 నుండి అనేక దేశాల్లో తలదాచుకున్నారు. ఆ క్రమంలోనే 2004 నుండి 2007 మధ్య తస్లీమా నస్రీన్ కోల్కతాలో నివసించారు. కోల్కతా తనకు గొప్ప మానవులను ఎందరినో అందించడమే కాకుండా ఆ నగరం నాకు 'రెండో ఇల్లు'గా నిలిచింది అని పేర్కొన్నారు. తస్లీమా నస్రీన్ ఆత్మకథ 'ద్విఖండితో' లోని కొన్ని భాగాలపై హింసాత్మక నిరసనలు చెలరేగడంతో ముస్లిం సమాజంలోని కొన్ని వర్గాల మనోభావాలను దెబ్బతీస్తోందనే ఆరోపణలతో 2003లో అప్పటి లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం నిషేధించింది. ముఖ్యంగా 'మత ఛాందసవాదులు ప్రేరేపించే అశాంతికి ఆమె ఉనికి కారణం కావచ్చు' అనే కారణంతో ప్రభుత్వం తస్లీమా నస్రీన్‌ని కోల్కతా నగరం విడిచి వెళ్ళండి అని విజ్ఞప్తి చేసిన క్రమంలోనే క్రమక్రమంగా ఆమె యూరోప్ వెళ్లిపోయారు. తస్లీమా నస్రీన్ మహిళల హక్కుల కోసం పనిచేస్తూనే అన్ని రకాల మత ఛాందసవాదాన్ని, అలాగే పితృస్వామ్య సంప్రదాయాలు, సంస్కృతులు మరియు ఆచారాలపై సునిశిత విమర్శలు చేశారు. 'ఏ దేశమూ మతంతో ముడిపడి ఉన్న మూఢనమ్మకాల పద్ధతులను, మతాల ధార్మిక పద్ధతులను విమర్శించకుండా నాగరికతను సాధించలేదు. రాజ్యాన్ని, మతాన్ని వేరు చేయకుండా ఏ రాజ్యం గాని, సమాజంగాని ఆధునికంగా మారలేదు. మతాన్ని ప్రభుత్వం నుండి వేరుగా ఉంచాలి. అణచివేతకు గురైనవారు ఎవరైనా సరే, నేను ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడ్డాను. ముస్లింలు హింసకు గురైనప్పుడల్లా నేను వారిని సమర్థించాను, అలాగే బంగ్లాదేశ్‌లో అణచివేతకు గురైన హిందు వులను లేదా పాకిస్తాన్‌లో అణచివేతకు గురైన క్రైస్తవులను కూడా సమర్థించాను. నాకు మత గుర్తింపు అప్రస్తుతం' అని పేర్కొన్న తస్లీమా నస్రీన్ వ్యాఖ్యలు సమతా భావన లకు అద్దం పడుతాయి.

తస్లీమా నస్రీన్ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత గత శుక్రవారం నాడు తిరిగి కోల్కతాకు చేరుకోవడం విశిష్ట ప్రాముఖ్యతను సంతరించు కుంది. 'తనను లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం కోల్కతా నుండి బయటకు పంపించిననూ మళ్ళీ తిరిగి వస్తాననే ఆశను తాను ఎన్నడూ వదులుకోలేదు' అని ఆమె భావోద్వేగానికి గురికావడం గమనార్హం. ఈ క్రమంలో ఆమె రాకని 'భావోద్వేగభరితమైన పునరాగమనానికి ప్రతీక'గా పేర్కొనవచ్చు. 'నేను నా సొంత దేశానికి తిరిగి వస్తున్నట్లుగా భావిస్తున్నాను. బెంగాల్ నా హృదయంలో ఎన్నడూ ఒక సరిహద్దుతోగానీ, ముళ్లకంచెతో గానీ విభజించబడలేదు. నేను ఇక్కడ వదిలిపెట్టిన జీవితంలోని ఒక భాగానికి తిరిగి వచ్చినట్లుగా అనిపించింది. అన్యాయం దీర్ఘకాలం ఉండవచ్చు కాని శాశ్వతం కాదు. భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కును వినియోగించుకున్నందుకు ఏ రచయిత కూడా తమ మాతృభూమిని విడిచి పెట్టకుండా ఉండే విధంగా భవిష్యత్తును ఆశిస్తున్నాను'అని తస్లీమా నస్రీన్ పేర్కొనడం తద్వారా భావ స్వేచ్ఛకు బలమైన గొంతుకగా నిలిచారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు భావస్వేచ్ఛ పరిరక్షణ కోసం ఆచరణాత్మకంగా ఉద్యమిస్తూ సాటి రచయితలకు అండగా నిలవాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

**- జె.జె.సి.పి. బాబూరావు**
94933 19690

## నియోజకవర్గం వారీగా అదనపు ఏఈఆర్ఓల నియామకం

- **జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 06 : మనం న్యూస్ :** అనంతపురం జిల్లాకు నియోజకవర్గం (మండలాల) వారీగా అదనపు ఏఈఆర్ఓలను భారత ఎన్నికల సంఘం నియామకం చేసిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా ఇందుకు సంబంధించిన గెజిట్ ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసిందని తెలిపారు. ఇంతకుముందు ఉన్న ఏఈఆర్ఓలకు అదనంగా సహాయక ఎన్నికల నమోదు అధికారుల (ఏఈఆర్ఓ)ను నియమించడం జరిగిందని తెలిపారు.

148 - రాయదుర్గం నియోజకవర్గం : డి.హీరేహాల్, కనేకల్, బొమ్మనహళ్, రాయదుర్గం రూరల్, రాయదుర్గం అర్బన్, గుమ్మగట్ట మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా నియమించారు.

149 - ఉరవకొండ నియోజకవర్గం : ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్, బెలుగుప్ప, అదనపు కుడేరు మండల పరిషత్ అధికారులుగా నియమించారు.

150 - గుంతకల్ నియోజకవర్గం : గుంతకల్ రూరల్, గుంతకల్ అర్బన్ కు అసిస్టెంట్ సిటీ ప్లానర్ను , గుత్తి రూరల్, గుత్తి అర్బన్ కు ఎంపీ ఎలక్షన్స్ ఇంజనీర్ ను , పామిడి మండలాలకు పరిషత్ అభివృద్ధి అధికారులను నియమించారు.

151 - తాడిపత్రి నియోజకవర్గం : పెద్దవడుగూరు, యాడికి రూరల్, పెద్దపప్పూరు, తాడపత్రి రూరల్ కు మండల పరిషత్ అభివృద్ధి అధికారులను నియమించారు. తాడపత్రి అర్బన్కు మున్సిపాలిటీ డిప్యూటీ ఇంజనీర్ లో నియమించారు.

152 - సింగనమల నియోజకవర్గం : బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల, సింగనమల, పుట్లూరు మండలాలకు పరిషత్ అధికారులను నియమించారు.

153 - అనంతపురం అర్బన్ నియోజకవర్గం : అనంతపురం అర్బన్ కు పౌర సరఫరాల డిప్యూటీ తాసిల్దారును, అనంతపురం అర్బన్ కు సూపరింటెండెంట్ ఇంజనీర్( ఏఎంసి ), ప్రణాళిక అధికారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1( ఏఎంసి ), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2( ఏఎంసి ) లను నియమించారు.

154 - కళ్యాణదుర్గం నియోజకవర్గం : కళ్యాణ్ దుర్గం అర్బన్ కు ప్రణాళిక అధికారి, కళ్యాణ్ దుర్గం గ్రామీణ కు మండల పరిషత్ అధికారి, కుందుర్పి, కంబదూరు, సెట్టూరు, బ్రహ్మసముద్రం కు మండల పరిషత్ అధికారులను నియమించారు.

155 - రాప్తాడు నియోజకవర్గం : అనంతపురం రూరల్ కు డిప్యూటీ తాసిల్దార్, డిపి కి మండల పరిషత్ అధికారిని,మండల స్వర్ణ గ్రామం అధికారి, ఆత్మకూరుకు , కనగానపల్లి, రామగిరి,చెన్నేకొత్తపల్లి మండల పరిషత్ అధికారులను నియమించారు.

# రైతు పొలాల్లో శాస్త్రవేత్తల సందర్శన

- **వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు యాజమాన్యంపై అవగాహన**




**గుడిబండ ఆగస్టు 6 మనం న్యూస్ః** వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పంటలను సంరక్షించుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. గురువారం గుడిబండ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతుల పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం పంటల పరిస్థితిని పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, అనంతపురం నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఐ. భాస్కర్ రావు, డా. కె సి. నటరాజ్, ఎస్ జె వి సూర్య, డా. పి వెంకటరమణ, డా. యం. జాహ్నవి పాల్గొని రైతులకు శాస్త్రీయ సలహాలు అందించారు. పంటల ప్రస్తుత పరిస్థితి, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పోషక నిర్వహణ యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగ మరియు కంది పంటలలో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు ఎకరానికి 1 కిలో పొటాషియం నైట్రేట్ లేదా 19:19:19 నీటిలో కలిపి పిచికారీ చేయడం వల్ల మొక్కలకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని శాస్త్రవేత్తలు సూచించారు.

# ఇది మెగా డిఎస్సీ కాదు -- దగా డిఎస్సీ




**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 6ః** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో భాగంగా గురువారం హిందూపురం పట్టణంలోని సద్భావన సర్కిల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికావేణు రెడ్డి ఆధ్వర్యంలో రిలే దీక్షలు మొదటి రోజు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇక పరిగి మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో వైసిపి పెనుగొండ నియోజకవర్గ సమన్వయకర్త జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పరిగి ఎంపీపీ సవితప్రభాకర్ పాల్గొని గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షలో వైసీపీ మండల శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీనియర్ నాయకుడు వేణు రెడ్డి ,రూరల్ ఎంపీపీ రత్నమ్మ ,చౌళూరు ఎంపీటీసీ వెంకటాపురం కృష్ణవేణి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.



# హైవే పక్కన సర్వీస్ రోడ్డు కోసం ధర్నా

**చిలమత్తూరు, ఆగస్ట్ 06, మనం న్యూస్ :** మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయితీ పెద్దన్నపల్లికి రాకపోకల కోసం సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ గ్రామస్థులు గురువారం ధర్నా హైవేపై ధర్నా నిర్వహించారు. బెంగుళూరు - విజయవాడ గ్రీన్ ఫీల్ హైవే నిర్మాణం వల్ల తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల కోడూరుతోపు నుండి ఎన్ హెచ్ 544జి మీదుగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలిని డిమాండ్ చేశారు. గ్రామస్థుల పోరాటానికి సిపిఐ, మరియు అనుబంధ సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, సిపిఐ నాయకులు మాట్లాడుతూ పెద్దన్నపల్లి గ్రామానికి చుట్టుపక్కల మూడు హైవేలు ఉన్నప్పటికీ సర్వీస్ రోడ్లు లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోడూరు జిల్లా పరిషత్ హైస్కూలుకు పెద్దన్నపల్లి నుండి విద్యార్థులు రోజు రాంగ్ రూట్ నందు ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. తమ డిమాండ్ నెరవేర్చకపోతే దశల వారీగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఎన్ఆర్ఐ మహిళను వేధించిన మంత్రిని తక్షణం బర్తరఫ్ చేయాలి

**చాట్లు, ఫోటోల ఆధారంగా ఫోరెన్సిక్ విచారణ జరిపించాలి: ఎమ్మెల్సీ**



**విశాఖపట్నం ఆగస్టు 6 మనం న్యూస్:** ఎన్ఆర్ఐ తెలుగు మహిళను వేధించిన మంత్రిని వెంటనే బర్తరఫ్ చేసి, చాట్లు, ఫోటోలు తదితర ఆధారాలపై ఫోరెన్సిక్ విచారణ జరిపించాలని వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 27 నెలలు గడిచినా రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.
రాష్ట్రంలో మహిళలపై ఏ రకమైన వేధింపులు, అఘాయిత్యాలు జరిగినా అందులో కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలే ఉంటున్నారని మండిపడ్డారు. ఈ వేధింపుల సంస్కృతిని రాష్ట్రానికే పరిమితం చేయకుండా విదేశాలకు విస్తరింపజేశారని ధ్వజమెత్తారు. వెన్నుపోటు తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ మంత్రి అమెరికాలోని డల్లాస్లో ఎన్ఆర్ఐ తెలుగు మహిళను వేధించారని సోషల్ మీడియాలో ఆరోపణలు వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలకు సంబంధించిన అపాయింట్మెంట్ కోరిన మహిళను ఒంటరిగా కలవాలని మంత్రి కోరడం, అనుచితంగా ఫోటోలు పంపి వేధించిన విషయం తెలిసి కూడా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బాధితురాలు నారా లోకేష్ను ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. బాధితురాలు చేసిన అన్ని ఆరోపణలపై కేసు నమోదు చేసి, నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఈ దారుణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే హోంమంత్రి అనితతో పాటు మహిళా మంత్రులు కూడా ఈ అంశంపై తమ వైఖరిని వెల్లడించాలని వరుదు కళ్యాణి కోరారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**విశాఖ అభివృద్ధి, సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించాలి**

**వినూత్న శకటాలు, ఆకర్షణీయ సాంస్క ృతిక ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**జేసీతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**



**విశాఖపట్నం, ఆగస్టు 6(మనం న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరితో కలిసి గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం నగర అభివృద్ధి, సాంస్క ృతిక వైభవం, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించాలన్నారు. శకటాల రూపకల్పనలో వినూత్నత ఉండాలని, ప్రజలను ఆకట్టుకునేలా కొత్త ఆలోచనలతో రూపొందించాలని చెప్పారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ భావన, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలను వివరిస్తూ వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శకటం రూపొందించాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంజీవిని, పీసీపీఎన్డీటీ చట్ట అమలు, ఆరోగ్య సేవల విస్తరణ, విద్యారంగ ప్రగతి, పరిశ్రమల శాఖ పురోగతి, నూతన ప్రాజెక్టులు వంటి అంశాలను ప్రతిబింబించే ప్రత్యేక శకటం ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటక ప్రాజెక్టులు, జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర ప్రాధాన్యత రంగాలకు సంబంధించిన అంశాలను కూడా శకటాల్లో ప్రదర్శించాలని పేర్కొన్నారు.సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించాలని, విద్యాశాఖ ఆధ్వర్యంలో కనీసం అరగంటపాటు నాణ్యమైన ప్రదర్శనలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విశాఖ సంస్క ృతి, సంప్రదాయాలు, రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీస్ శాఖ, ఎన్సీసీ, సీఆర్పీఎఫ్, నేవీ తదితర దళాల బృందాలు గార్డ్ ఆఫ్ హానర్లో పాల్గొనేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరేడ్లో రక్షణ దళాల ప్రతిభ, దేశభక్తి, క్రమశిక్షణ ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.వేడుకల నిర్వహణకు సంబంధించిన ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో చదును చేసి గ్రౌండ్ క్లియరెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.
వేదిక అలంకరణ, వీఐపీ సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వేడుకల ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా 20 స్టాళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రజలకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందించేలా శాఖలు తమ ప్రదర్శనలను సిద్ధం చేయాలని సూచించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, సిబ్బంది, సంస్థలను గుర్తించి రాష్ట్ర, జిల్లా స్థాయి పురస్కారాలకు సిఫారసు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆహ్వాన పత్రికలను ముందుగానే సిద్ధం చేసి సంబంధిత అతిథులకు అందజేయాలన్నారు. ముఖ్య అతిథి ప్రసంగం, కార్యక్రమాల షెడ్యూల్, ప్రోటోకాల్ అంశాలను ముందస్తుగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విశాఖపట్నం అభివృద్ధికి అద్దం పట్టేలా, ప్రజల్లో దేశభక్తి భావనను పెంపొందించేలా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రవీందర్ ధామా, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, పోలీసు శాఖ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, విద్య, వైద్య ఆరోగ్య, పర్యాటక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాఘవేంద్రున్ని సన్నిధిలో ఏపీ టూరిజం ఛైర్మన్ నుకసాని బాలాజీ

**మంత్రాలయం, ఆగస్టు 6(మనం న్యూస్):** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. నుకసాని బాలాజీ కుటుంబ సభ్యులతో గురువారం వచ్చారు. వారికి మఠం అధికారులు స్వాగతం పలికారు. వారు గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని ,ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు.తదనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావన్ని దర్శించుకున్నారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వామిజిని కలిసి మంత్రాలయం, పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి చర్చించారు. పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు వారికి శేషవస్త్రం కప్పి , ఫలమంత్రాక్షతలు ఇచ్చి రాఘవేంద్ర స్వామి జ్ఞాపికను ఇచ్చి ఆశీర్వదించారు.ఆయన వెంట మంత్రాలయం సీఐ దస్తగిరి బాబు ,మంత్రాలయం టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ పవన్ కుమార్, , ప్రోటోకాల్ కానిస్టేబుల్ రంగస్వామి ఉన్నారు.

# అక్రమ భూములపై కఠిన చర్యలు తప్పవు

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం**

**పెందుర్తి, ఆగస్టు 6 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం గురువారం పెందుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్తో పాటు రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలతో ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడిని మనం రీజినల్ చీఫ్ బ్యూరో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.జి. తిలక్, స్త్రీ న్యూస్ ప్రతినిధి పవన్, దళిత వాయిస్ ప్రతినిధి దివాకర్, మనం స్టాఫ్ రిపోర్టర్ టి. శ్రీనివాస్ ప్రతినిధి కిషోర్ పట్నాయక్ ఇన్నర్ వ్యూ ఎడిటర్ ఎం. డి రాజు పలువురు జర్నలిస్ట్ లు శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం అక్రమ ఆక్రమణలకు గురైన భూములను ప్రత్యక్షంగా పరిశీలించి, బాధిత ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి, చట్టబద్ధంగా పరిష్కరించాలని రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పోలీసు శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు లేదా ఎస్సీ వర్గాలకు చెందిన భూములు అక్రమ ఆక్రమణలకు గురైతే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఆక్రమణదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, భూ వివాదాల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.



## నేడు వేల్పురాయిలో మంత్రి పర్యటన



**రణస్థలం, కోటబొమ్మాళి ఆగస్టు7 :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రణస్థలం మండలం వెల్పురాయి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే)లో నిర్వహించే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల సాగు అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు అవగాహన కల్పించి, పలు సూచనలు అందించనున్నారు.

# ఆగస్టు 7, 8, 9 తేదీల్లో చట్టవిరుద్ధ బంద్లు, ర్యాలీల పిలుపులపై పోలీసు హెచ్చరిక



**కూనవరం ఆగస్టు 06.(మనం న్యూస్):** ఆగస్టు 7, 8, 9, 2026 తేదీల్లో కొన్ని సంఘాలు బంద్లు, ర్యాలీలు, ధర్నాలు తదితర కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు జిల్లా పోలీసు శాఖ దష్టికి వచ్చినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలియజేయునదేమనగా, పోలవరం జిల్లా పరిధిలో ఎటువంటి ర్యాలీలు, రహదారి దిగ్బంధనలు లేదా బంద్ల నిర్వహణకు పోలీసు శాఖ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసివేయించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, బంద్లు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా లేదా ఇతరులను ప్రేరేపించినా సంబంధిత వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత (భ్రాఖి)తో పాటు అమలులో ఉన్న ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

ప్రజలు ఎటువంటి వదంతులు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న అసత్య సమాచారాన్ని నమ్మకుండా తమ దైనందిన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విజ్ఞప్తి చేశారు.

# గిరిజన విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు ఆదర్శనీయం

**ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్పర్సన్ మిరియాల శిరీషా దేవి**



**విశాఖపట్నం, ఆగస్టు 06:** గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, సంక్షేమ సదుపాయాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ఛైర్పర్సన్ మిరియాల శిరీషా దేవి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మారికవలస ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ బాలికల గురుకుల పాఠశాలను సహచర సభ్యుడు పేరాబత్తుల రాజశేఖరం, ఇతర అధికారులతో కలిసి ఆమె సందర్శించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత నిర్వహణ తదితర అంశాలను పరిశీలించిన ఆమె అక్కడి వాతావరణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనుకూలమైన అభ్యాస వాతావరణం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.

అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఆమె, అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ, పోషకాహార ప్రమాణాలపై ఆరా తీశారు. భోజనం పరిశుభ్రంగా, రుచికరంగా ఉండటంతో పాటు విద్యార్థుల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న తీరు సంతృప్తికరంగా ఉందన్నారు. విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఛైర్పర్సన్ వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పాఠశాల అనుభవాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన విజ్ఞానం, ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.


ఉపాధ్యాయులతో సమావేశమైన ఆమె బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యాస ఫలితాలు, పోటీ పరీక్షల శిక్షణ, డిజిటల్ విద్య, సహపాఠ్య కార్యక్రమాల అమలుపై చర్చించారు. విద్యార్థుల్లో విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలను అభినందించారు. గిరిజన విద్యార్థులకు ఉత్తమ విద్యా అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గురుకుల విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ పి.వి. సుబ్బారెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ యు. నాగమునియ్య, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# దళితుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్



**విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ గౌరవ సభ్యులు రావాడ సీతారాం పెందుర్తి ఎమ్మార్వో కార్యాలయంలో దళితుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పలువురు దళితులు తమ సమస్యలను నేరుగా కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ ఆక్రమణలు, అసైన్డ్ భూముల రక్షణ, పట్టాదారు సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, గృహ స్థలాల సమస్యలు, స్మశాన వాటికలకు సంబంధించిన సమస్యలు, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కొరతతో పాటు ఇతర సామాజిక సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. వినతులను పరిశీలించిన గౌరవ సభ్యులు శ్రీ రావాడ సీతారాం గారు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మా పిల్లల వివాహాలకు తప్పక రావాలని ఆహ్వానం



**విజయవాడ, ఆగస్టు 6(మనం న్యూస్):** విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , టిడిపి యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల నాగరాజు కుమారుడు, గుమ్మనురు జయరాం కుమార్తె వివాహం ఆగస్టు 30న జరగనున్న నేపథ్యంలో వివాహ ఆహ్వాన పత్రికనుమంత్రి నారా లోకేష్ కి అందజేసి, కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన నారా లోకేష్ వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# అధిక ప్రమాద గర్భధారణలను ముందుగానే గుర్తించాలి

**ఏఎన్ఎంలకు ప్రత్యేక శిక్షణ**

**మాతా–శిశు మరణాల నివారణే లక్ష్యం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఫైరోజా బేగం**




**పుట్టపర్తి, ఆగస్టు 6(మనం న్యూస్):** గర్భిణీలలో అధిక ప్రమాద పరిస్థితులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించడం ద్వారా మాతా-శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఫైరోజా బేగం తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. ఎస్. చెన్నారెడ్డి ఆధ్వర్యంలో, ఆర్మాన్ సంస్థ ప్రతినిధి డా. చరణ్ తేజ్ నిర్వహణలో పుట్టపర్తి డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు (ఏఎన్ఎంలు)కు అధిక ప్రమాద గర్భధారణ గుర్తింపు, నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

డా. కె. గాయత్రి, డా. దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో గర్భధారణ ప్రారంభ దశలో వైద్య చరిత్ర సేకరణ, గర్భిణీల నమోదు, రక్తహీనత, అధిక రక్తపోటు, గర్భధారణలో మధుమేహం, ప్రసవానికి ముందు రక్తస్రావం, మూర్ఛ వ్యాధి, క్షయవ్యాధి, జ్వరం, గతంలో సిజేరియన్ ప్రసవం జరిగిన చరిత్ర, గుండె సంబంధిత వ్యాధులు వంటి అధిక ప్రమాద పరిస్థితులను గుర్తించే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఫీల్ స్థాయిలో కేసులను ఎలా నిర్వహించాలి, అవసరమైన సమయంలో ఉన్నత వైద్య కేంద్రాలకు ఎలా రిఫర్ చేయాలనే అంశాలపై కూడా శిక్షణ ఇచ్చారు. మిగిలిన అంశాలపై శుక్రవారం (ఆగస్టు 7) రెండో రోజు శిక్షణ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణ అనంతరం ఏఎన్ఎంలకు ప్రీ-టెస్ట్, పోస్ట్-టెస్ట్ నిర్వహించి వారి అవగాహనను అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. సునీల్, పద్మజ, డీపీఎం నాగరాజు, డీపీహెచ్ఎన్వో వీరమ్మ, సీహెచ్వో వన్నప్ప తదితరులు పాల్గొన్నారు

## పశుసంవర్ధకంపై కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమీక్ష



**పుట్టపర్తి, ఆగస్టు 6(మనం న్యూస్):** వికసిత్ భారత్-గ్రామీణ్ ఉపాధి హామీ , ఉద్యానవన తోటల అభివృద్ధి, పశుసంవర్ధక శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని అధికారుల కు స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 26,615 మంది వేతనదారులు ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారని పేర్కొన్న కలెక్టర్, సగటు దినసరి వేతనం రూ.286.19 (91.73శాతం ) సాధించడం సంతృప్తికరమని తెలిపారు. అయితే కదిరి, నల్లచెరువు, ఓబులదేవరచెరువు, రొద్దం మండలాల్లో పనుల పురోగతిని మరింత వేగవంతం చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉద్యానవన తోటల అభివృద్ధిలో జిల్లాకు నిర్దేశించిన 7,500 ఎకరాల లక్ష్యంలో 4,461 ఎకరాలు గుర్తించి, 4,003 ఎకరాలకు పరిపాలనా అనుమతు లు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే 1,540 ఎకరాల్లో గుంతల తవ్వకం, 226.78 ఎకరాల్లో మొక్కల నాటడం పూర్తయిందని పేర్కొంటూ, వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు.

## ప్రజల సంతృప్తే పాలనకు గీటురాయి



**పుట్టపర్తి, ఆగస్టు 6 మనం న్యూస్:** జిల్లాలో ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, ప్రజా సేవల నాణ్యతపై రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అన్నా క్యాంటీన్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధిదీపాల నిర్వహణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రజల నుంచి 85 శాతానికి పైగా సానుకూల స్పందన రావడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. మడకశిర, హిందూపురం ప్రభుత్వాసుపత్రి క్యాంటీన్లు 100 శాతం ఉత్తమ సేవలు అందిస్తున్నాయని ప్రశంసించారు. అయితే పుట్టపర్తి, ఏనుములపల్లి క్యాంటీన్లలో పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తన, నిర్ణీత సమయాలకు సేవలందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పట్టణాల్లో తాగునీటి నాణ్యతపై సగటున 66.72 శాతం సానుకూల స్పందన నమోదైందని తెలిపారు. ధర్మవరం మెరుగ్గా ఉన్నప్పటికీ, మడకశిర, పుట్టపర్తి, హిందూపురం ప్రాంతాల్లో తాగునీటి నాణ్యత, సరఫరా సమయాలపై వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు.



## పాడి రైతును భయపెడుతున్న లంపీ స్కిన్ వ్యాధి

**ఒళ్లంతా ముద్ద చర్మంగా మారుతున్న పశువులు**

**క్యాంప్రిపాక్స్ వైరస్ అంటు వ్యాధి**

**పాడి రైతు మేల్కొనకపోతే తీవ్ర నష్టం**

**బత్తలపల్లి, ఆగస్టు 5 మనం న్యూస్:** అంతా సజావుగా జరుగుతున్న సమయంలో పాడి రైతులకు తీవ్ర భయాందోళనలు తప్పడం లేదు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వర్షాలు రాక పంటలు సక్రమంగా పండగ రైతులు పాడి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా కూడా పాడి రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది. ఇదే సమయంలో ఆ రైతుకు అంతుచిక్కని లంపి స్కిన్ డిసీజ్ (ఎల్ఎస్డీ) వ్యాధులు అంటుతుండడంతో పశువుల ఒళ్లంతా దుద్దుర్లు కట్టి పాలు శాతం తగ్గుతూ రోజు రోజుకు పాడిపశువులు బలహీనత అవుతున్నాయి. వీటివల్ల పాడి రైతులు అనేక చికిత్సలు చేయించుకుంటూ కరువుకాలంలో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు.

మనం Manam Guntur, Krishna
గుంటూరు, కృష్ణా

# ఆరోగ్య కేంద్రంపై స్వార్థ రాజకీయాలా?.. ప్రజారోగ్యంతో చెలగాటమా?

- అన్ని అనుమతులు పూర్తయిన వేళ స్థలం మార్పు యత్నాలపై గుమ్మలూరులో గుసగుసలు
- మూడు గ్రామాలకు అందుబాటులో ఉన్నచోటే నిర్మించాలని ప్రజల డిమాండ్



**గుమ్మలూరు, ఆగస్టు 6, మనం న్యూస్ :** గుమ్మలూరు గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కార్యరూపం దాల్చే తరుణంలో స్థలం మార్పు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం రాజకీయ వివాదానికి దారితీస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య కేంద్రం మంజూరైనా స్థల సేకరణ పూర్తికాక నిర్మాణం ముందుకు సాగలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం స్థానిక శాసనసభ్యుడు పితాని సత్యనారాయణ దృష్టికి నాయకులు విషయాన్ని తీసుకెళ్లడంతో స్థల సేకరణ ప్రక్రియ వేగం పుంజుకుందని స్థానికులు చెబుతున్నారు. అనేక ప్రాంతాలను పరిశీలించిన అనంతరం గ్రామంలోని బియ్యం మిల్లుకు ఎదురుగా, పెద్దపేటను ఆనుకుని ఉన్న సర్వే సంఖ్యలు 351, 352 పరిధిలోని సుమారు 90 సెంట్ల ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైనదిగా గుర్తించారు. గుమ్మలూరు, వద్దిపర్రు, రావిపాడు గ్రామాలకు మధ్యలో ఉండటంతో పాటు ప్రధాన రహదారిని ఆనుకుని ఉండటం వల్ల సామాన్యులు, పేదలకు సైతం సులభంగా చేరుకునే అవకాశం ఉంటుందని భావించారు. అయితే ఈ ప్రభుత్వ భూమిలో కొంత భాగం ఆక్రమణలకు గురై నిర్మాణాలు వెలిసినట్లు గుర్తించడంతో శాసనసభ్యుడు పితాని సత్యనారాయణ ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో రెవెన్యూ అధికారులు పలుమార్లు కొలతలు నిర్వహించి హద్దులు నిర్ణయించి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగించారన్న ఆరోపణలు వినిపించాయి. అనంతరం స్వయంగా స్థలాన్ని పరిశీలించిన శాసనసభ్యుడు ఆరోగ్య కేంద్రానికి ఇదే అనువైన ప్రాంతమని పేర్కొని ఆక్రమణలను తొలగించి ఇక్కడే నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన తీర్మానాలు చేసి వైద్య, ఆరోగ్య శాఖకు పంపాలని రెవెన్యూ, పంచాయతీ అధికారులను ఆదేశించగా సంబంధిత పత్రాలు అందజేసినట్లు తెలుస్తోంది. ఆ తరువాత సమగ్ర నిర్మాణ నివేదిక సిద్ధం చేయడం, గుత్తేదారు ఎంపిక, ఒప్పంద ప్రక్రియ తదితర పనులు పూర్తయ్యాయి. ఈ నెల 3న రెవెన్యూ అధికారులు స్థలంలో కొలతలు నిర్వహించి ఆక్రమణలో ఉన్న పశువుల పాకతో పాటు జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న దుకాణాన్ని యంత్రం సహాయంతో తొలగించగా, 4న తహసీల్దారు వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు భూమి స్వాధీన పత్రాలను అందజేసినట్లు సమాచారం. ఇక శాసనసభ్యుడి చేతుల మీదుగా శంకుస్థాపన జరగడమే తరువాయి అని ప్రజలు భావిస్తున్న సమయంలో ఆరోగ్య కేంద్రాన్ని మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం గ్రామంలో కలకలం రేపుతోంది. గతంలో ఆరోగ్య కేంద్రానికి స్థలం ఇచ్చేందుకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ముందుకొచ్చినప్పటికీ ఆయన ప్రతిపాదించిన స్థలం మూడు గ్రామాల ప్రజలకు అనువుగా లేదని, విధించిన షరతులు ఆమోదయోగ్యంగా లేవన్న కారణాలతో అధికారులు ఆ ప్రతిపాదనను తిరస్కరించినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం నిర్మాణానికి ఎంపికైన ప్రాంతంలో తన భూమికి ఆనుకుని విలువైన ప్రభుత్వ భూమి ఉండటంతో దానిని కాపాడుకునేందుకే సదరు వ్యక్తి మరోసారి తన స్థలాన్ని ఆరోగ్య కేంద్రానికి ఇస్తానంటూ ముందుకొచ్చారన్న ఆరోపణలు గ్రామంలో వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తి వివరణ తెలియాల్సి ఉంది. ఇదే సమయంలో ప్రస్తుతం ఎంపిక చేసిన ప్రాంతంలో ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరగడం ఇష్టంలేని కొందరు రాజకీయ నాయకులు కూడా స్థలం మార్పు కోసం ప్రయత్నిస్తున్నారన్న చర్చ సాగుతోంది.

అన్ని అనుమతులు పొంది, భూమి స్వాధీన ప్రక్రియ పూర్తయి, నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్థలాన్ని కాదని గ్రామానికి దూరంగా మరో ప్రాంతానికి ఆరోగ్య కేంద్రాన్ని తరలించేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజారోగ్యం కంటే కొందరి స్వలాభమే ముఖ్యమా? మూడు గ్రామాల పేదల సౌకర్యం కంటే కొందరి భూముల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రాధాన్యమా? అంటూ నిలదీస్తున్నారు. ప్రజలకు మేలు చేసే విషయంలో రాజకీయాలకు చోటివ్వడం సరికాదని, కొందరు నాయకులు తాము అనుకున్నదే జరగాలన్న మొండివైఖరితో వ్యవహరిస్తే అది కూటమి ప్రభుత్వానికే చెడ్డపేరు తెస్తుందని, ఈ వ్యవహారం సొంత కూటమి కార్యకర్తల్లోనూ అసంతృప్తికి కారణమవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంతోకాలంగా గ్రామానికి రోజంతా వైద్య సేవలు అందించే ఆసుపత్రి రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వస్తే గర్భిణులు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాన్ని వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం వివాదంలోకి లాగి నిర్మాణాన్ని ఆలస్యం చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా శాసనసభ్యుడు పితాని సత్యనారాయణతో పాటు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వాస్తవాలను పరిశీలించి, ఇప్పటికే అన్ని అనుమతులు పూర్తయి మూడు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్న స్థలంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించి రాజకీయ వివాదానికి తెరదించాలని గుమ్మలూరు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కాలువ మురికినీరే.. ప్రజలకు తాగునీరా?

**శుద్ధి చేయకుండానే పైతొట్టెలకు ఎక్కిస్తున్నారంటూ గ్రామస్థుల ఆందోళన**

**పంచాయతీ తీరు మారకపోతే స్థానిక పోరులో కూటమికి ప్రజాగ్రహం తప్పదని హెచ్చరిక**



**పోడూరు, ఆగస్టు 6, మనం న్యూస్ :** పోడూరు గ్రామ పంచాయతీలో పాలన అస్తవ్యస్తంగా మారిందంటూ గ్రామస్థుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాల కారణంగా కాలువలో ప్రవహిస్తున్న నీటిని పంచాయతీ చెరువులోకి మళ్లించి, ఆ నీటిని తగినంత కాలం నిల్వ ఉంచి శుద్ధి చేస్తున్నారా లేదా అన్న అనుమానాల మధ్యనే నేరుగా పైతొట్టెలకు ఎక్కించి గొట్టాల ద్వారా గ్రామంలోని గృహాలకు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలువ నుంచి వచ్చే నీటిలో మట్టి, చెత్తాచెదారం, ఇతర కలుషిత పదార్థాలు కలిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటిని పరీక్షించకుండా, తాగేందుకు సురక్షితమని నిర్ధారించకుండా ప్రజలకు ఎలా సరఫరా చేస్తారని గ్రామస్థులు పంచాయతీ సిబ్బందిని నిలదీస్తున్నారు. ప్రజల దాహం తీర్చాల్సిన పంచాయతీ వారి ఆరోగ్యాన్నే ప్రమాదంలోకి నెట్టేలా వ్యవహరించడం ఏమిటని మండిపడుతున్నారు. కలుషిత నీటి వల్ల అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని భయాందోళన వ్యక్తం చేస్తూ, ఏదైనా జరగరానిది జరిగాక అధికారులు మేల్కొంటారా అని ప్రశ్నిస్తున్నారు.

ప్రజారోగ్యంతో ముడిపడిన తాగునీటి విషయంలో ఏమాత్రం అలక్ష్యానికి తావులేకుండా నీటి నాణ్యతను పరీక్షించి, అవసరమైన శుద్ధి చర్యలు చేపట్టిన తరువాతే సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీరు వంటి కనీస సదుపాయాల నిర్వహణపై కూటమి నాయకులు సైతం దృష్టి సారించడం లేదన్న అసంతృప్తి ప్రజల్లో వ్యక్తమవుతోంది. పంచాయతీ యంత్రాంగాన్ని ప్రశ్నించి సమస్యలను పరిష్కరించాల్సిన స్థానిక నాయకత్వం మౌనం వహిస్తే ప్రజల అసహనం చివరకు కూటమిపైనే పడుతుందని హెచ్చరిస్తున్నారు. ఓట్లు అడిగే సమయంలో ఇంటింటికీ వచ్చే నాయకులు ఇప్పుడు ప్రజలకు అందుతున్న నీటి నాణ్యతపై ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్న గ్రామంలో వినిపిస్తోంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, కూటమి నాయకులు మేల్కొని తాగునీటి నాణ్యతను పరీక్షించి ఫలితాలను ప్రజలకు వెల్లడించడంతో పాటు పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి వ్యవస్థలను చక్కదిద్దాలని, లేకపోతే ప్రస్తుతం పేరుకుపోతున్న ప్రజాగ్రహం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ఎదురుదెబ్బగా మారే అవకాశం ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## శాకంబరిగా కామాక్షిదేవి



**వాసవి పెనుగొండ ఆగస్టు 6 మనం న్యూస్ :** పెనుగొండ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని కామాక్షి అమ్మవారిని శాకంబరిగా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, ఫలాలతో ఆలయ అర్చకుడు కొండవీటి సూర్యనారాయణమూర్తి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలు, రైతులు సుఖశాంతులు, సంతోషాలతో ఉండాలని శాంకబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.అమ్మవారిని శాకంబరీదేవిగా పూజిస్తే ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా ఉంటాయని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బిడ్డకు తొలి రక్ష తల్లిపాలే

- సెక్టార్ పర్యవేక్షకురాలు హేమ తులసి



**పోడూరు, ఆగస్టు 6, మనం న్యూస్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పాలకొల్లు ప్రాజెక్టు పోడూరు మండలం సీడీపీఓ ఉమా ఆదేశాల మేరకు పెనుమాదం అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ పర్యవేక్షకురాలు హేమ తులసి మాట్లాడుతూ నవజాత శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు అందించాలని తెలిపారు. తల్లిపాల ద్వారా బిడ్డకు అవసరమైన పోషకాలతో పాటు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ బిడ్డకు క్రమం తప్పకుండా పాలివ్వాలని వివరించారు. కార్యక్రమానికి స్థానిక అంగన్వాడీ కార్యకర్త పీతల రాజమణి అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళా పోలీసు వాసవి, ఆశా కార్యకర్త కె.విజయ, అంగన్వాడీ సహాయకురాలు పి.గౌరీ, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరంలో రెండేళ్ల పాలనపై ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే



**ఏలేశ్వరం,ఆగష్టు,6:-(మనం న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని యర్రవరం గ్రామంలో నిర్వహించారు.గ్రామ నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకారావు అద్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరైయారు. కూటమి పార్టీ శ్రేణులుతో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలు,మహిళా సాధికారత,యువతకు ఉపాధి అవకాశాలు,పేదల సంక్షేమం తదితర రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా పట్టణ ప్రజలు కుల సమస్యలను తెలిపారని వాటిని వెంటనే పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, ఘట్టం వెంకట రమణ,కూటమి నాయకులు గంగిరెడ్ల మణికంఠ, తోట వెంకటేశ్వరావు, బండారు సూరిబాబు, ఆకుల నాని, జిగటాపు సూరిబాబు, పెంటకోట శ్రీధర్, ఓనుము మంగ ,పలువురు నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రాజీమార్గమే.. రాజమార్గం

**ప్రత్తిపాడులో మధ్యవర్తిత్వంపై న్యాయవాదుల బైక్ ర్యాలీ**



**ప్రత్తిపాడు, ఆగస్టు 6 మనం న్యూస్:** కోర్టు కేసుల సత్వర, సామరస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వ విధానం ఎంతో దోహదపడుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎల్. గోపీనాథ్ తెలిపారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'మధ్యవర్తిత్వం అవగాహన వారోత్సవాల'లో భాగంగా స్థానిక కోర్టు ప్రాంగణం వద్ద గురువారం భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎల్. గోపీనాథ్ మాట్లాడుతూ కోర్టుల చుట్టూ తిరగకుండా సమయం, డబ్బు వృథా కాకుండా కేసులను సులభ మార్గంలో పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వం ఉత్తమమైన మార్గమని స్పష్టం చేశారు. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల్లో ఈ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించేందుకే ఈ అవగాహన సదస్సులు, బైక్ ర్యాలీలు, స్టాళ్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం న్యాయవాదులు, సిబ్బంది పట్టణ వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 'రాజీ మార్గమే రాజమార్గం', 'నిరుపేదలు వద్దు చింత న్యాయ సేవా సంస్థ ఉంది మీ చెంత', 'ఉచిత న్యాయ సహాయం పొందడం పేదవారి హక్కు' అంటూ చేసిన నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ అడ్వకేట్లు, మీడియేటర్లు, పారా లీగల్ వాలంటీర్లు, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన బొమ్మిడి శ్రీను



**కాత్రేనికోన ఆగష్టు 6 మనం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు కాత్రేనికోన మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను అధినాయకుడు జగన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలియజేశారు. గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాల్లో విజయం సాధించే దిశగా పనిచేయాలని అధినాయకుడు తెలియజేసినట్లు శ్రీనివాస్ తెలియజేశారు.

## సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో శాకంబరి మహోత్సవం




**వాసవి పెనుగొండ,ఆగస్టు 6 మనం న్యూస్:** వడలి సాయిబాబా ఆలయంలో గురువారం శాకంబరి అలంకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపాలెంకు చెందిన అంజూరి వెంకటేశ్వరరావు,శ్రీమతి దుర్గ దంపతులు బాబా భక్తులకు ప్రసాద వితరణ చేశారు.శాకంబరి అలంకారం కోసం పలువురు దాతలు కూరగాయలు, ఇతర నైవేద్య సామగ్రిని సమర్పించారు. నల్లి సత్యనారాయణ 30 కిలోల కూరగాయలు, అడ్డగళ్ల ఆదియ్య (మల్లేశ్వరం) 10 కిలోల కూరగాయలు, యనమదల సాయి బాబా (పేకేరు) 5 కిలోల మిరపకాయలు, దమ్మా సత్యం (ఆచంట ) 10 కిలోల ఉల్లిపాయలు, గంద్రోతు సత్యనారాయణ (సిద్ధాంతం) వాక్కాయలను అందజేశారు.అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు బాబా వారి తరపున వడలి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారికి సారె సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి రైతన్నా మీ కోసం

- ఎడిఏ మురళి కృష్ణ



**పాలకొల్లు, ఆగష్టు 6,మనం ప్రతినిధి :** పాలకొల్లు మండలం లో నేటి నుండి రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగునని ఏ డి ఏ పి మురళి కృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా వరి పంట పై ఎల్ ని నో ప్రభావం అడిగమించడానికి కార్యాచరణ ప్రణాళిక రైతులకు తెలియజేయడం కోసం ప్రతీ రైతు సేవ కేంద్రం గ్రామం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు అధికారులు ప్రతీ రైతు ఇంటికి వెళ్లి వరి పంట పై జరిగే మార్పులను వివరిస్తారు అని అయన తెలిపారు.వీరితో పాటు నీటి సంఘం సభ్యులు, అభ్యుదయ రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. దీనిలో భాగంగా రేపు తిల్లపూడి సొసైటీ వద్ద శాస్త్ర వేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులతో చర్చిస్తారని ఏ డి ఏ మురళి కృష్ణ తెలిపారు.

## డీఎస్సీ నియామకాల్లో అక్రమాలను నిరసిస్తూ పాలకొల్లులో వైస్సార్సీపీ రిలే నిరాహార దీక్ష ప్రారంభం



**పాలకొల్లు, ఆగష్టు 6,మనం ప్రతినిధి:** పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమాలపై డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ పాలకొల్లు పట్టణం గాంధీ బొమ్మల సెంటర్ నందు రిలే నిరహార దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకా శేషుబాబు, గుణ్ణంబాబు, చెల్లెం ఆనంద్ ప్రకాష్, యడ్ల తాతాజీ, నడపన గోవింద రాజుల నాయుడు, ఎంపీపీ వినకొండ రవి ధనలక్ష్మి,ఖండవల్లి వాసు,సాలా నరసయ్య, కోరాడ శ్రీనివాస్, ఉచ్చుల స్టాలిన్ ,కర్రజయసరిత ,మద్దా చంద్రకళ ,బండి రమేష్,పెచ్చేటి విమల ,మామిడిశెట్టి చిట్టిబాబు, ),దేవరాజేష్,జోగాడా ఉమా మహేశ్వర రావు ,వీరామల్లికార్జుడు),ప్రసాదుల రాము ,జోగి వెంకటేశ్వర రావు,), మైలాబత్తుల మైకేల్ రాజు ,మోర్త గిరీష్ ,కోట రత్నరాజు , పాలపర్తి కృపానాధ్ ,చెన్ను విజయ్ , యకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంపా పంట కాలువలో మురుగు నిల్వ




**అన్నవరం, ఆగష్టు 6 , మనం న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలోని పంపా నదిని ఆనుకుని ఉన్న పంపా పంట కాలువ అధ్వాన్నంగా మారింది. ఇటీవల కాలంలో పంపా నది నుంచి కాలువలోకి నీటి ప్రవాహం లేకపోవడంతో మురుగునీరు, మట్టి పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో కాలువ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంపా పంట కాలువ ఎస్సీపేటను ఆనుకుని మాలపేట, మాదిగపేట ప్రాంతాల గుండా ప్రవహిస్తోంది. నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోవడంతో కాలువ మురుగు నిల్వగా మారి దోమలు, ఈగలు విపరీతంగా పెరిగాయి. దుర్వాసనతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతుండగా, చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని, అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. కాలువలో పేరుకుపోయిన మురుగు, మట్టిని వెంటనే తొలగించి, పంపా నది నుంచి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. పంపా నీటిపారుదల శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కాలువను శుభ్రపరచడంతో పాటు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమాలను ఆపేదే లేదు

- నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందే..!
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్

**అనంతపురం, ఆగస్టు 06 : మనం న్యూస్ :** డీఎస్సీ-2025 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందేనని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి. తొలి రోజు దీక్షలో వైఎస్ఆర్సీపీ యువజన విభాగం, ట్రేడ్ యూనియన్ నేతలు, 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్లకు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు కూర్చుకున్నారు. దీక్షా శిబిరాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై మండిపడ్డారు. ఇందుకోసం ఏకంగా జీవోలను కూడా మార్చారని విమర్శించారు. ఇదే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, కదిరిలో అర్హత ఉన్నా అభ్యర్థులకు టీచర్ పోస్టులు రాలేదని తెలిపారు. గుంతకల్లులో ఓ టీడీపీ నాయకుడి కుమార్తె పద్మావతి తనకు అన్యాయం జరిగిందని టీడీపీ జెండాలు పెట్టుకుని కుటుంబ సభ్యులతో మునిసిపల్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేస్తున్నారని తెలియజేశారు. కదిరిలో దివ్యాంగ అభ్యర్థికి అర్హత ఉన్నా పోస్టు రాలేదన్నారు. సదరు అభ్యర్థి తన వైకల్యానికి సంబంధించి మెడికల్ రీఎగ్జామ్ చేసుకుని వెళ్లినా పోస్టు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం మరొకటి కావాలా? అని ప్రశ్నించారు. నారా లోకేష్ రాజీనామా చేసే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.



## పిబిసి కెనాల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**గొల్లప్రోలు ఆగస్టు 6 మనం న్యూస్;** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండల మున్సిపాలిటీ పరిధి ఏ కే మల్లవరం ఆర్ ఆర్బీ చెరువు కళింగల్లను, గొల్లప్రోలు పరిధి పి బి సి ఏలేరు. కాలువల పూడికతీతల ను.రైతులసాగు నీటి సామర్థ్యాన్ని గురువారం కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ఇరిగేషన్ అధికారులు తూర్పు డెల్టా ఛైర్మెన్ మొరాల శెట్టి సునీల్ కుమార్ తో కలిసి గురువారం పరిశీలించారు. దీనిలో భాగంగా గొల్లప్రోలు ప్రథమ వార్డు సూరంపేట ప్రజలు విన్నపం మేరకు సూరంపేటకు రహదారి రక్షిత మంచినీరు మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపడతామని కలెక్టర్ హరేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు .

దీనిలో భాగంగా మున్సిపాలిటీ ప్రజలు, రైతుల సమస్యలను ఆయన అధికారులను రైతులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన పార్టీ నాయకుడు తూర్పు డెల్టా చైర్మన్ మొరాల శెట్టి సునీల్ కుమార్ స్థానిక జనసేన పార్టీ నాయకులు బస్వా చిట్టిబాబు గొల్లప్రోలు జనసేన పార్టీ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు టైగర్ గంగబాబు జనసేన పార్టీ విధేయుడు మొగలి వీరబాబు నీటి సంఘం అధ్యక్షుడు దువ్వ ఏడుకొండలు దమ్మాల దొరబాబు పేకేటి సుబ్రహ్మణ్యం మొగలి రామ్మూర్తి ఇరిగేషన్ వ్యవసాయ అధికారులు, డి ఈ శ్రీనివాస్ శేషగిరిరావు గొల్లప్రోలు ఎస్త్రరామకృష్ణ వివిధ శాఖల అధికారులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

# స్వర్ణ పల్లకిలో మృతిక బృందావనం



**మంత్రాలయం , ఆగస్టు 6 మనం న్యూస్:** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం లో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని స్వర్ణ పల్లకి లో ఉంచి అశేష భక్తుల నడుమ, భాజా భజంత్రీలు , మంగళ వాయిద్యాల మధ్య, శ్రీ రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం సెక్యూరిటీ ఇంచార్జీ రమేష్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్య, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి



**కర్నూలు ఆగస్ట్ 06మనం న్యూస్:** ఛలో ఢిల్లీ - 2026 కార్యక్రమంలో భాగంగా విశ్వ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు పగడాల ఆనంద్ బాబు ఆధ్వర్యంలో జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసి బీసీ విద్యార్థులు, యువత మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పగడాల ఆనంద్ బాబు మాట్లాడుతూ, దేశంలో బీసీలకు రాజ్యాంగం కల్పించిన అవకాశాలు సమర్థవంతంగా అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, సామాజిక న్యాయం మరియు చట్టపరమైన రక్షణ అంశాలపై క్రింది డిమాండ్లను జాతీయ బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.జాతీయ బీసీ కమిషన్ చైర్పర్సన్ ఈ వినతిపత్రాన్ని స్వీకరించి, ఇందులోని అంశాలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి తగిన చర్యల కోసం సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వి. భరత్ కుమార్ ఆచారి, బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్, విద్యార్థి నాయకులు మహబూబ్ బాషా, కుమార్ పాల్గొన్నారు.

# డి-ఫామ్ పట్టా భూమి వివాదానికి చట్టబద్ధ పరిష్కారమే లక్ష్యం


- **రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం**

**కర్నూలు, ఆగస్టు 6:మనం న్యూస్:** డి-ఫామ్ పట్టా భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారంలో చట్టబద్ధమైన రికార్డులు, న్యాయస్థానాల ఆదేశాల ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల భిక్షం (దాసు) తెలిపారు. గురువారం ఆస్పరి మండలం హలీగేరి గ్రామంలోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఆంజనేయ భూమి సర్వే నెం.120/3లోని 4.00 ఎకరాల భూమికి సంబంధించిన వివాదంపై క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి, సంబంధిత రెవెన్యూ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డి-ఫామ్ పట్టాలు, రెవెన్యూ రికార్డులు, సరెండర్ పత్రాలు, కోర్టు ఉత్తర్వులు తదితర అధికారిక దస్త్రాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం చట్ట ప్రకారం అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ వర్గాల భూ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఓబులేసు, తహసీల్దార్ మల్లికార్జున, సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధిసాధ్యం



**దేవనకొండ, ఆగస్టు 6, ( మనం న్యూస్):** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివ ప్రసాద్ గార్ల ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున గ్రామంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలని , పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు అనంతరం వారు ప్రభుత్వ సేవలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేలా చేపడుతున్న చర్యలను తెలియజేస్తూ ప్రజల అభిప్రాయాలు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ఆప్యాయంగా మమేకమై వారి సూచనలు స్వీకరించారు. ప్రజల సహకారంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సందుపాలెం లాలప్ప, పెద్ద కౌలుట్ల, ఎర్రకోలుట్ల, పాపన్న, రవికుమార్ , వీరేష్ , తిప్పన్న, గోపాల్, శివ, రంగన్న, మల్లారెడ్డి, అలీ భాష, ఉసేని, బాలు.కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలసిన పాలకమండలి

**మహానంది, ఆగస్ట్6,మనంన్యూస్:** శ్రీశైల నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర రెడ్డిని మహానంది దేవస్థానం పాలక మండలి చైర్మన్ నరాల చంద్ర మౌళీశ్వర రెడ్డి తో పాటు పాలక మండలి సభ్యులు కలసి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రెండు సంవత్సరాలుగా కాలిగా వున్న పాలక మండలి ని ఎమ్మెల్యే బుడ్డా ఇటీవలే ఏర్పాటు చేశారు. శ్రీకామేశ్వరీ దేవి సమేత మహానందీశ్వర స్వామివార్ల కు సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు ధన్యులమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంచర్ల శివ శంకర్ చౌదరి,ఉల్లి మధు, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెర్నేకల్లో సామాజిక నీటి శుభ్రత కేంద్రం ప్రారంభం



**దేవనకొండ, ఆగస్టు 6, ( మనం న్యూస్ )** దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుభ్రత కేంద్రాన్ని ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తెర్నేకల్ వెంకప్ప ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటంలో పరిశుభ్రమైన తాగునీటి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండటం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం ఈ కేంద్రాన్ని వినియోగించుకొని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, తెర్నేకల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, డీపిటీ గోపాల్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కోర్టు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బాటమింద రాజన్న, మాజీ సర్పంచ్ అరుణ్కుమార్ పాల్గొన్నారు. అలాగే చిన్న రాముడు, ఎం. లక్ష్మన్న, దుబ్బ లచ్చి రామాంజనేయులు, బాటమింద రాజు, వి. పెద్దయ్య, వేరుకుల సతీష్, సందప్ప రాముడు, మాజీ ఉపసర్పంచ్ సత్యరాజు, బోండాల తిమ్మప్ప, పరమాల నాగేష్,
లతీఫ్తో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తల్లిపాల వారోత్సవాలు




**కర్నూలు సిటీ ఆగస్ట్ మనం న్యూస్ :** తల్లిపాల వారోత్సవం సందర్భంగా గురువారం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కర్నూల్ అర్బన్ ఆధ్వర్యంలో బంగారు పేట -1 సెంటర్ నందు గర్భవతులు, బాలింతలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. బాలింతలు, గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిసి సూపర్వైజర్ కే మాణిక్యమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దివ్య, ఏఎన్ఎం జీవిత, అంగన్వాడీ కార్యకర్త ఆనందమ్మ, ఆశ వర్కర్ జ్యోతి పాల్గొన్నారు

# నా ప్రజలే నా దేవుళ్ళు.. గిత్త



**నందికొట్కూర్ (మనం న్యూస్)** నందికొట్కూరు నియోజకవర్గం ప్రజలే నా దేవుళ్ళు అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త ఏసూర్య ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ప్రజల ముంగిటకు పాలన... అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యం నందికొట్కూరు పట్టణం 20వ వార్డులో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానికులకు వివరించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# డిఎస్సీ అక్రమాలపై సిబిఐ తో విచారణ జరపాలి

- **వైయస్సార్సీపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి వై. సీతారామిరెడ్డి**



**మంత్రాలయం ,మనం న్యూస్ ;-** డిఎస్సీ అక్రమాలపై సిబిఐ తో విచారణ జరపాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వై. సీతారామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వైఎస్సార్ సీపీ పార్టీ ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన మంత్రాలయంలో ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి నేతృత్వంలో కోసిగి మండలాధ్యక్షులు మురళి మోహన్ రెడ్డి సమక్షంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ నియామకాలపై అక్రమాలు జరిగాయని వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమాలకు బాధ్యులైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య వైసిపి నాయకులు , బూదూరు నారాయణరెడ్డి, రాచుమర్రి శ్రీనివాసులు, కురువ మల్లికార్జున వైస్ ఎంపీపీ కొడుకు రాఘవేంద్ర రామాంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైలు కింద పడి వ్యక్తి మృతి



**మహానంది, ఆగస్ట్6,మనంన్యూస్:** మహానంది మండల పరిధిలోని నందిపల్లి గోపవరం గ్రామాల మధ్య రైలు కింద పడి వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గురువారం సీతారామాపురం గ్రామానికి చెందిన శేఖర్ (32) అనే వ్యక్తి రైలు పట్టాలపై శవమై కనిపించాడు. స్థానికుల సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్ట్ మార్టం నిమితం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు.అయితే ఆత్మహత్య చేసు కున్నాడా, ప్రమాద వశాత్తా తెలియాలసి వుంది. ఏదిఏమైనా మృతికి గల కారణాలు తెలియాలసి వుంది.

# ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన కేటుగాడు

**సి.బెళగల్ఆగస్ట్ 06మనం న్యూస్ :** సి.బెళగల్ మండల పరిధిలోని బస్టాండ్ ఆవరణంలో శివపార్వతుల గుడి ప్రక్కన ఉన్న ప్రభుత్వ స్థలమును కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన కేటుగాడి ఉదంతం ఇది వివరాల్లోకెళ్తే సి.బెళగల్ మండల పరిధిలోని సర్వేనెంబర్ 463 లో ఉన్న ప్రభుత్వ స్థలమును బోయ నారాయణ అనే వ్యక్తి సర్వే నెంబర్ 457 చూపించి సర్వే నెంబర్ 467లో ఉన్న ఉన్న ప్రభుత్వ స్థలంలో రాత్రి రాత్రికి అక్రమ నిర్మాణం చేపడుతున్న అధికారులు మాత్రము చూసి చూడనట్లు వ్యవహరిస్తూ కబ్జాదారునికి అధికారులు రాజకీయ నాయకులు అన్నదండలు పుష్కలంగా ఉండడంతో కబ్జాదారుడు తనకు ఎలాంటి అడ్డు అదుపు లేకుండా ఎవరైనా ఇది ప్రభుత్వ స్థలం అని అడిగితే కోర్టు ఇంజక్షన్ చూపించి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని పలువురు వాపోతున్నారు అయినప్పటికీ కొంతమంది నాయకులు ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రము నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంలో మతలబు ఏమిటని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు

# సంక్షేమ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**బేతంచేర్ల ఆగస్ట్ 6( మనం న్యూస్):** కూటమి ప్రభుత్వ నిర్వహిస్తున్న 2 ఏళ్ల నమ్మకం - సంక్షేమం అభివృద్ధి - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పట్టణంలోని 13వ వార్డు దుర్గపేట కాలనీలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు కూటమి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన పథకాలను ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు వారికి తెలిపారు కాలనీలలో వారి సమస్యలు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ దృష్టికి తెచ్చారు వారి సమస్యలు వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని తెలిపారు పెన్షన్లు ఇండ్ల మంజూరు రావడంలేదని తెలిపారు

# ప్రత్తిపాడు మండల సమాఖ్యను సందర్శించిన స్త్రీనిధి ఎండీ హరిప్రసాద్

- **బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల ప్రగతిపై సమీక్ష**
- **ఉపాధి యూనిట్ల పరిశీలన**



**ప్రత్తిపాడు, ఆగస్టు 06 మనం న్యూస్:** ప్రత్తిపాడు మండల మహిళా సమాఖ్య కార్యాలయాన్ని స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్, బ్యాంకు లింకేజీ అడిషనల్ డైరెక్టర్ రామ్మోహన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మండల సమాఖ్య పరిధిలో అమలవుతున్న బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల ప్రగతిపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం స్త్రీనిధి రుణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, సిబ్బంది మూవ్మెంట్ రిజిస్టర్లను అధికారులతో కలిసి పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, మహిళా సంఘాల అభివృద్ధికి నిధులు సకాలంలో అందేలా చూడాలని అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం మండల పరిధిలోని పలు జీవనోపాధి యూనిట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్తిపాడులోని పద్మావతి మహిళా సంఘం సభ్యురాలు సింగిలీదేవి అనూష నిర్వహిస్తున్న అగరబత్తి తయారీ యూనిట్ను, ధర్మవరంలో జువ్వల సత్య నిర్వహిస్తున్న ఎంబ్రాయిడరీ యూనిట్ను సందర్శించారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించేలా ఉపాధి మార్గాలను సమర్థవంతంగా నిర్వహిస్తుండటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాయ్, డిపిఎం భరత్, డిజిఎం శ్యామల, ఏజీఎం శివకుమార్, సిబిఓ ఫైనాన్స్ ఎపిఎం సన్యాసిరావు, మండల ఎపిఎం వెంకట్, మేనేజర్ నూకరత్నం, సీసీలు, ఎంఎస్ఏలు పాల్గొన్నారు.



# సి బెళగల్ పోలీస్ స్టేషన్ అకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సి బెలగల్ ఆగస్ట్ 06మనం న్యూస్:** సి.బెలగల్ పోలీసు స్టేషన్ను గురువారం నాడుకర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్లోని స్టేషన్ రికార్డులు, నమోదైన కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, నిందితుల అరెస్టులు, దర్యాప్తు స్థితిగతులను సమీక్షించారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకిన్గ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి రికవరీలు చేపట్టాలని సూచించారు. మరియు ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వర సేవలు అందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. కర్నూలు ఎస్పీ తో పాటు కోడుమూరు సీఐ తబ్రేజ్, సి.బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

# తూనికలు కొలతలు శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**కాట్రేనికోన ఆగస్టు 6 మనం ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తూనికలు కొలతల శాఖ ఇంచార్జి ఇన్స్పెక్టర్ వి ఎస్ మోహన్ ఆధ్వర్యంలో గురువారం కాట్రేనికోనలో షాపులు నిర్వహిస్తున్న దుకాణాలను తనిఖీ చేశారు. తూనికలు కొలతల శాఖ నిబంధనలు సక్రమంగా పాటించని పలు దుకాణాల కాటాలను పరిశీలన చేశారు. ఒక మటన్, ఎరువులు, షాపులలో కాటాలకు సంబంధించిన లోపాలను గుర్తించి కేసులు నమోదు చేశామని మోహన్ తెలియజేశారు.వ్యాపారులు వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరాలకు ఒక సంవత్సరం, రాళ్లు ఉపయోగించే ఆర్డినరీ కాటాలకు రెండు సంవత్సరాలు గడువు తీరిన తరువాత సీల్ వేయించుకోవాలని, ఈ విధంగా నిబంధనలను పాటించకుండా తప్పుడు తూకాలు నిర్వహిస్తూ వ్యాపారాలు చేస్తే కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.తనిఖీలలో తునికలు కొలతలు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తరకంచిలో వన్ మంత్ - వన్ విలేజ్

- **పలు సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన శ్రీను**

**ప్రతిపాడు, ఆగస్టు 06 మనం న్యూస్:** వన్ మంత్ - వన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉత్తరకంచి గ్రామంలో బుధవారం తహశీల్దార్ ఎం. సూర్యప్రభ అధ్యక్షతన అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో సుదీర్ఘకాలంగా నెలకొన్న పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ శీరం శ్రీను నేతృత్వంలో తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శీరం శ్రీను మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ సూర్యప్రభ వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సిబ్బంది, పలువురు జనసేన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కారము మా ధ్యేయం



- **ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**

**బేతంచేర్ల ఆగస్ట్ 6 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ₹‘2 ఏళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మండల పరిధిలో కోలుముల పల్లె గ్రామంలో నిజాంగారి రామనాథం జగదీష్ జనార్ధన్ గజమాలలతో స్వాగతం పలికారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తామని వాటికి సంబంధించిన అధికారతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని తెలిపారు గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రజల నుంచి లభిస్తున్న విశేష ఆదరణ అభినందనలు పార్టీకి మరింత బలం చేకూరుస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య ఉన్నం ఎల్లా నాగయ్య బుగ్గన ప్రభాకర్ రెడ్డి భీమేష్ రెడ్డి బిజెపి నాయకులు నాగమోహన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# తండ్రితో 'బరి'లో దిగనున్న వరుణ్ తేజ్..

కథానాయకుడు వరుణ్ తేజ్ తన తదుపరి చిత్రం 'బరి'కి సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా యదు వంశీ దర్శకత్వంలో ఈ చిత్రం రానుంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిహారిక ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని వరుణ్ తేజ్ పంచుకున్నారు. ఇందులో నాగబాబు నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

'కొరియన్ కనకరాజు' ప్రచారంలో భాగంగా ఎన్ఆర్ఐ అభిమానులతో ముచ్చటించిన వరుణ్ ఈ విషయాన్ని వెల్లడించారు. దీంతో మొదటి సారి ఈ తండ్రీ కొడుకులు స్క్రీన్ పంచుకోనుండడంతో సినిమాపై ఆసక్తినెలకొంది. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ సినిమాగా 'బరి'ని తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రం కోసం వరుణ్ ఏడు నెలలుగా వాలీబాల్ ప్రాక్టీస్ చేస్తున్నారు. వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలనే ప్రణాళికతో శరవేగంగా షూటింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' ప్రచారంలో బిజీగా ఉన్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ప్రతి సవాలుకు జవాబు ఇద్దాం: గౌతమ్ గంభీర్



మొన్నటి వరకు వన్డేలు, టీ20లు ఆడిన భారత జట్టు ఇప్పుడు టెస్టు ఫార్మాట్ లో తలపడేందుకు సిద్ధమైంది. ఇప్పటికే శ్రీలంకకు చేరుకొన్న టీమ్ఇండియా.. ఆ జట్టుతో రెండో టెస్టుల సిరీస్ ను ఆడనుంది. ఆగస్టు 15 నుంచి గాలె వేదికగా మొదటి టెస్టు ప్రారంభం కానుంది. దానికంటే ముందు.. శుక్రవారం నుంచి మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ క్రమంలో టీమ్ఇండియా ఆటగాళ్లకు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కీలక సూచనలను చేశాడు. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

''మన ముందు ఏ లక్ష్యం ఉందో మనకు తెలుసు. ఎందుకోసం ఆడుతున్నామో తెలుసు. పరిమితులను అధిగమించగలం. ఏదైనా సాధించగలం. అన్ని విభాగాల్లోనూ సత్తా చూపించగలం. బ్యాటింగ్, బౌలింగ్ ఏదైనా సరే.. ఆగస్టు 15 ఉదయం నుంచి మనకు ఎదురయ్యే ప్రతి సవాలుకు జవాబు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలి. ఇప్పట్నుంచే అందుకోసం సన్నద్ధమవుదాం.

ఇప్పుడు మనతోపాటు ఇద్దరు కొత్త ప్లేయర్లు ఉన్నారు. వారిద్దరికి శుభాకాంక్షలు చెబుతున్నా. సరాంశ్ ఇక్కడి వరకు వచ్చేందుకు చాలా కష్టపడ్డావు. ఎప్పుడు అవకాశం వచ్చినా దేశం, కుటుంబం గర్వపడేలా చేస్తావని ఆశిస్తున్నా. ఇక ఆకిబ్ నబీకి స్వాగతం. గత సీజన్ లో అదరగొట్టావు. జమ్ముకశ్మీర్ జట్టు రంజీ ట్రోఫీని నెగ్గడంలో కీలక పాత్ర పోషించావు. ఇక, మనతోపాటు పనిచేసేందుకు శుభదీప్ ఘోష్ (ఫీల్డింగ్ కోచ్) వచ్చారు. చాలా జట్లతో గత కొన్నేళ్లుగా ఆయన వర్క్ చేశారు. ఆయన నిబద్ధత, ఎనర్జీ లెవల్స్ అద్భుతం. తన ప్రతిభతో మనందరిని లక్ష్యం దిశగా తీసుకెళ్తారని ఆశిస్తున్నా'' అని గౌతమ్ గంభీర్ వ్యాఖ్యానించాడు.



మహిళల ఆసియా కప్ 2026..

# భారత్, పాక్ మ్యాచ్ ఎప్పుడంటే?

మహిళల ఆసియా కప్ 2026 మ్యాచ్ ల షెడ్యూల్ ను గురువారం అధికారికంగా విడుదల చేశారు. మ్యాచ్ లు ఆగస్టు 28 నుంచి మొదలవుతాయి. సెప్టెంబర్ 13న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. టీ20 ఫార్మాట్ లో జరిగే ఈ టోర్నీలో టీమ్ఇండియా తొలి మ్యాచ్ ను ఆగస్టు 30న థాయ్ లాండ్ తో ఆడనుంది. సెప్టెంబర్ 5న చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. టోర్నీలో అన్ని మ్యాచ్ లు దుబాయిలోనే జరగనున్నాయి.

# షెడ్యూల్ మారింది..

## సౌతాఫ్రికా టూర్‌లో టీ20లు కూడా..

ఈ ఏడాది చివర్లో భారత మహిళల జట్టు సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్ లో టీమ్ఇండియా.. సఫారీలతో ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడేలా ముందుగా షెడ్యూల్ రూపొందించారు. తాజాగా ఈ షెడ్యూల్ సవరించి మూడు టీ20లు జోడించినట్లు సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు గురువారం తెలిపింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తొలి ఐసీసీ మహిళల ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించనున్నారు. టీ20 ఫార్మాట్ లో మ్యాచ్ లు జరగనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఈ సిరీస్ ఇరుజట్లకు ఈ టీ20 సిరీస్ సన్నాహకంగా ఉపయోగపడనుందని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు వివరించింది.



సవరించిన షెడ్యూల్ ప్రకారం.. సౌతాఫ్రికా, భారత్ డిసెంబరు 9-12 మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ లో తలపడనున్నాయి. అదే నెల 16-22 మధ్య వన్డే సిరీస్, 26-30 మధ్య టీ20 సిరీస్ నిర్వహించనున్నారు. టెస్టు మ్యాచ్ కు గెబెరా, వన్డేలకు పార్ల్, కేప్ టౌన్, బ్లోమ్ఫోంటైన్ ఆతిథ్యమివ్వనున్నాయి. తొలి టీ20 బెనోనిలో, మిగిలిన రెండు టీ20లు పోచెఫ్ స్ట్రూమ్ లో జరగనున్నాయి.

# సింధు తొలి ప్రత్యర్థి సోఫియా



ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో భారత షట్లర్లకు మిశ్రమ డ్రా ఎదురైంది. ఆసియా ఛాంపియన్ షిప్ రజత పతక విజేత ఆయుష్ శెట్టి తొలి రౌండ్లో అత్యంత కఠిన ప్రత్యర్థిని ఢీ కొట్టనున్నాడు. పురుషుల సింగిల్స్ ఆరంభ రౌండ్లో అతడు డిఫెండింగ్ ఛాంపియన్ షి యు కి (చైనా)తో ఆడతాడు. పీవీ సింధు, లక్ష్యసేన్ లకు మాత్రం ఆరంభంలో సానుకూల డ్రా లభించింది. మహిళల సింగిల్స్ లో ప్రపంచ 141వ ర్యాంకు షట్లర్ సోఫియా నోబెల్ (ఐర్లాండ్)తో పోరుతో సింధు టైటిల్ వేటను ఆరంభించనుంది. మెడల్ రౌండ్లకు ముందు ప్రపంచ నంబర్ వన్ ఆన్ సి యంగ్ (దక్షిణ కొరియా), డిఫెండింగ్ ఛాంపియన్ యమగూచి (జపాన్) ఆమెకు ఎదురయ్యే అవకాశం లేదు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో లక్ష్యసేన్.. ఆస్ట్రియాకు చెందిన ఫిలిమాన్ తో తలపడతాడు. రెండో రౌండ్లో అతడు కునన్లావ్ (థాయ్ లాండ్)తో ఆడే అవకాశముంది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో అయిదో సీడ్ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జంటకు బై లభించింది. ఈ టోర్నీలో ప్రతి విభాగంలోనూ భారత్ కు రెండు ఎంట్రీలు ఉన్నాయి. మహిళల డబుల్స్ మొదటి రౌండ్లో గాయత్రి గోపీచంద్, ట్రీసా జాలీ ద్వయం.. స్పెయిన్ కు చెందిన పౌలా లోపెజ్, లూసికా రోడ్రిగ్వెజ్ జంటను ఢీకొంటుంది.

# 'ది ప్యారడైజ్' టీజర్.. నాని ఫ్యాన్స్‌కు ఇక మాస్ జాతరే

టాలీవుడ్ అగ్ర హీరో నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో వస్తున్న మరో సినిమా ది ప్యారడైజ్. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ హీరోయిన్ గా మెరువనున్నారు. అయితే, ఎన్నో రోజులుగా ఈ సినిమా కోసం నాని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రక్రియ దాదాపు ఫినిష్ అయిన నేపథ్యంలో తాజాగా బిగ్ అప్డేట్ ఇచ్చింది చిత్ర బృందం. ఈ ప్యారడైజ్ సినిమా టీజర్ ను విడుదల చేసింది. ఇందులో మునుపెన్నడు లేని మాస్ లుక్ లో నాని కనిపించారు. టీజర్ లో యాక్షన్ సీన్స్ అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా అనిరుధ్ అందించిన బీజీఎం టీజర్ లో హైలెట్ గా నిలిచింది. అంతేకాదు దిష్టంతా పోవాలే ! అంటూ నాని చెప్పే డైలాగ్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. అది కూడా చేతి నిండా బ్లేడ్లు పట్టుకొని, నాని వార్నింగ్ ఇవ్వడం ఆరాచకంగా ఉంది. కాగా ఈ సినిమా వచ్చే నెల 24వ తేదీన రిలీజ్ కానుంది.



# టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన రుక్మిణి వసంత్?

తెలుగు సినీ అభిమానులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కనున్న సినిమా ఒకటి. ఈ చిత్రాన్ని 'ఆర్‌సీ17' అనే వర్కింగ్ టైటిల్ తో ఇప్పటికే అధికారికంగా ప్రకటించినప్పటికీ, ఆ తర్వాత ఎలాంటి అప్ డేట్ రాలేదు. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ పనులు మరికొంత కాలం కొనసాగనున్న నేపథ్యంలో షూటింగ్ ప్రారంభం కావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని సమాచారం.

అయితే ఈ చిత్రానికి హీరోయిన్ ను మాత్రం మేకర్స్ దాదాపు ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం వినిపిస్తున్న వార్తల ప్రకారం, రామ్ చరణ్ కు జోడీగా కన్నడ నటి రుక్మిణి వసంత్ ను ఎంపిక చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు కూడా జరిపినట్లు ప్రచారం జరుగుతుంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ హీరోయిన్గా కనిపించే అవకాశాలు ఉన్నాయని టాక్. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరి నిజంగానే రుక్మిణి వసంత్ ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో హీరోయిన్ గా ఎంపికవుతుందా? లేక మరో హీరోయిన్ కు అవకాశం దక్కుతుందా? అనేది తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే.



# ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా చిరు?

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంధ్రప్రదేశ్ అధికారిక బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించనున్నారంటూ వస్తున్న వార్తలను ఆయన టీమ్ ఖండించింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపింది. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న వార్తలను నమ్మొద్దని తెలిపింది.

ఏపీ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం చిరంజీవిని కోరిందంటూ గత రెండు రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా చిరంజీవికి ఉన్న ప్రజాదరణతో పర్యాటకం, పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆ వార్తల సారాంశం. అయితే, ఇది పూర్తిగా అవాస్తవమని ఇలాంటి ధ్రువీకరించని వార్తలను, అసత్య ప్రచారాలను దయచేసి ప్రచారం చేయొద్దని చిరంజీవి టీమ్ కోరింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన విడుదల చేయడంతో ఫేక్ న్యూస్ కు చెక్ పెట్టినట్లైంది.



**సినిమాలపైనే చిరంజీవి దృష్టి**

సినిమాల్లో రీఎంట్రీ తర్వాత చిరంజీవి దృష్టి అంతా సినిమాలపైనే పెట్టారు. ఒకదాని తర్వాత ఒకటి ప్రకటిస్తూ యువ కథానాయకులకు దీటుగా సినిమాలు చేస్తున్నారు. బాబీ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న మెగా 158గా సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ చిత్ర టైటిల్ టీజర్ని చిరు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇక వశిష్ఠ దర్శకత్వంలో రూపొందిన సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'ను దసరా సందర్భంగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీన్ని కూడా చిరు పుట్టినరోజు సందర్భంగానే ప్రకటించే అవకాశముంది. వీటి తర్వాత శ్రీకాంత్ ఓదెల మూవీ చేయాల్సి ఉంది. నాని ఈ సినిమాకు నిర్మాత.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151,
And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.